


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 363, పేజీలు - 08

మంగళవారం, మే 27, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కేసీఆర్‌పై రేవంత్ బ్రహ్మాస్త్రం



## - టైం చూసి మరీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ లో కవిత లేఖ తరువాత అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అటు ఢిల్లీ కేంద్రంగా రేవంత్ పార్టీ పరంగా కీలక నిర్ణయాల పైన చర్చిస్తున్నారు. ఈ వారంలోనే మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అంతర్గత సమస్యలు ఎదుర్కొంటున్న వేళ రేవంత్ ఇదే సరైన సమయంగా భావిస్తున్న రేవంత్ బీఆర్ఎస్ పైన మరో అస్త్రం ప్రయోగించేందుకు సిద్దమయ్యారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న కీలక ప్రకటనకు సమాయత్తం అవుతున్నారు.

### రేవంత్ కొత్త వ్యూహం

ముఖ్యమంత్రి రేవంత్ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు అనుమతి దక్కింది. ఈ నెలాఖరులోగా మంత్రి వర్గ విస్తరణ పూర్తి కానుంది. ఆ వెంటనే పెండింగ్ లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వీలుగా సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ ఎన్నిక ల పైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికల పైన?

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్) కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు తెలుస్తోంది.

### సమరానికి సై

సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో సమీక్ష చేసినట్లు సమాచారం. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ వచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రాజకీయంగానూ స్థానిక సంస్థల ఎన్నిక ల నిర్వహణకు ఇదే సరైన సమయంగా సీఎం రేవంత్ భావిస్తున్నారు. తాము అమలు చేస్తున్న పథకాలతో గ్రామాల్లో తమకు

2లో..

## గుజరాత్ వడోదరలో
# ప్రధాని మోదీ రోడ్ షో

- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం



**వడోదర (ప్రశ్న న్యూస్)** దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో

2లో..

## దేశీయ సౌర విద్యుత్
# ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

- 2030 నాటికి 500 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి దేశ లక్ష్యమన్న చంద్రబాబు
- దేశీయంగా సౌర పరికరాల తయారీ సామర్థ్యం పెంపుపై కేంద్రం దృష్టి
- సౌర విద్యుత్ తయారీని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వ సమగ్ర విధానం
- రాష్ట్రంలో లక్షల ఉద్యోగాల కల్పన




**అమరావతి (ప్రశ్న న్యూస్)** సౌర విద్యుత్ రంగంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఈ ప్రగతికి పునాది వేసే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రముఖస్థానాన్ని ఆక్రమించింది. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలో, రాష్ట్రం సౌర విద్యుత్ తయారీ కేంద్రంగా ఎదుగుతోందని, భారతదేశం నిర్దేశించుకున్న హరిత ఇంధన లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యల ప్రకారం, 2030 నాటికి దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతుండగా, ఆ దిశగా అవసరమైన పరికరాల తయారీకి దేశీయంగా బలమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం అత్యవసరమైంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక భాగస్వామిగా మారుతోంది

2లో..

## దేశంలో 1000 దాటిన
# కరోనా కేసులు

- ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

2లో..



## జలదిగ్బంధంలో ముంబై

- 107 ఏళ్లలో ఇదే అత్యధిక వర్షపాతం

2లో..



## చేప ప్రసాదం పంపిణీ
# తేదీలు ఖరారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో ప్రతి సంవత్సరం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే బత్తిని సోదరుల చేప ప్రసాదం పంపిణీ తేదీలు ఖరారయ్యాయి.

2లో..

## రాహుల్ గాంధీతో మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

- కీలక అంశాలపై సమాలోచనలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని రాబోయే ఒకటి రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు. ఈ భేటీ

2లో..

## "ఒకే దేశం ఒకే ఎన్నిక"
# ఆచరణ సాధ్యమే

- చెన్నైలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



**చెన్నై / అమరావతి (ప్రశ్న న్యూస్)** "వన్ నేషన్ – వన్ ఎలక్షన్" విధానం దేశ ప్రయోజనాల కోసం అవసరమైన, ఆర్థిక ఖర్చులను తగ్గించే, పాలనా సామర్థ్యాన్ని పెంచే చర్యగా పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తమిళనాడు బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఒకే దేశం – ఒకే ఎన్నిక వర్క్ షాప్‌నకు పవన్ హాజరయ్యారు. అందులో కీలక వ్యాఖ్యలు చేశారు. 1951-52లో రూ. 11,000 కోట్లతో జరిగిన ఎన్నికల ఖర్చు 2019-20 నాటికి రూ. 60,000 కోట్లకు పెరిగిందని తన ప్రసంగంలో గుర్తు చేశారు. ఈ విధానం ద్వారా ఖర్చులను తగ్గించవచ్చని దేశ ప్రగతిని సాధించడంలో,

2లో..

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

- ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం
- ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి
- ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్
- తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ నోటీసులు జారీ చేసింది. 28వ తేదీన తమ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో ఆదేశించారు. గతంలో ఓ సారి ఏసీబీ ఈ కేసు అంశంలో ప్రశ్నించింది. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. కానీ హఠాత్తుగా ఇప్పుడు మరోసారి నోటీసులు జారీ చేసింది. పెద్దగా సమయం కూడా ఇవ్వకుండా రెండు రోజుల్లోనే తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించడం హాట్ టాపిక్ గా మారింది. నోటీసులపై కేటీఆర్ సోషల్ మీడియాలో స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా

2లో..

# ప్రమాద భీమా.. రూ.కోటి

- దేశ చరిత్రలోనే తెలంగాణలో తొలిసారి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సంక్షేమం, భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఈ నిబద్ధతను చాటుతూ.. విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడిన ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ కార్మికుల కుటుంబాలకు ఈ భారీ బీమా మొత్తాన్ని అందజేసింది. ఎన్‌పీడీసీఎల్ (నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్) పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అంతేకాకుండా విద్యుత్ శాఖలో ప్రాణాలు కోల్పోయిన

2లో..

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో
# విషాదం

2లో..

- గోదావరిలో 8 మంది యువకులు గల్లంతు



## తెలుగు రాష్ట్రాలను తాకిన
# నైరుతి రుతుపవనాలు

2లో..

- గుడ్ న్యూస్ చెప్పిన వాతావరణ శాఖ



## వైఎస్సార్ కడప ఓకే..
### ఎన్టీఆర్ విజయవాడ ఎప్పుడు.?

- ప్రభుత్వానికి షర్మిల ప్రశ్న

2లో..



## తెలంగాణలో స్థానిక సంస్థల
# ఎన్నికలపై బిగ్ అప్డేట్

- త్వరలోనే కీలక ప్రకటన

2లో..



# దేశంలో 1000 దాటిన కరోనా కేసులు

**- ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది.

ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

# జలదిగ్బంధంలో ముంబై

ముంబై (ప్రశ్న న్యూస్) దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరం చరిత్రలో ఓ కొత్త అధ్యాయం లిఖించబడింది. గత 107 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా మే నెలలో అత్యధిక వర్షపాతం నమోదై, సరికొత్త రికార్డు సృష్టించింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి కురిసిన కుండపోత వానలతో నగరం అక్షరాలా జలదిగ్బంధంలో చిక్కుకుంది.

జనజీవనం స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబయి సహా పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసి, పరిస్థితి తీవ్రతను స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం 11 గంటల సమయానికే బృహన్‌ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలోని అనేక ప్రాంతాలు 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతంతో తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా దక్షిణ ముంబయిపై వరుణుడు ప్రతాపం చూపించాడు. నారిమన్‌పాయింట్ స్టేషన్‌లో అత్యధికంగా 252 మి.మీ., బైకుల్లా ఈ-వార్డులో 213 మి.మీ., చారిత్రక కొలాబా ప్రాంతంలో 207 మి.మీ., డుటకి స్టేషన్‌లో 202 మి.మీ. చొప్పున రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. మెరైన్ లైన్స్, చందన్‌వాడీ, మెమోన్‌వాడ, వర్లీ వంటి ప్రాంతాలు కూడా 170 మి.మీ. పైబడిన వర్షపాతంతో అతలాకుతలమయ్యాయి.

### శతాబ్దపు రికార్డు బద్దలు

కొలాబా అబ్జర్వేటరీ గణాంకాల ప్రకారం, ఈ మే నెలలో ఇప్పటివరకు నమోదైన మొత్తం వర్షపాతం 295 మిల్లీమీటర్లు. ఇది గడిచిన 107 సంవత్సరాలలో మే నెలలో నమోదైన అత్యధిక వర్షపాతం కావడం గమనార్హం. ఇంతకుముందు 1918వ సంవత్సరంలో మే నెలలో 279.4 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డవ్వగా, ఆ శతాబ్దపు రికార్డు ఇప్పుడు కనుమరుగైంది. ఈ అసాధారణ వర్షపాతం నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

### ముందే వచ్చిన నైరుతి

ఈసారి నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రను పది రోజులు ముందుగానే పలకరించడం ఈ భారీ వర్షాలకు ఒక కారణంగా వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా జూన్ 5వ తేదీ తర్వాత ప్రవేశించే రుతుపవనాలు, ఈసారి మే చివరి వారంలోనే తమ ప్రభావాన్ని చూపించడం మొదలుపెట్టాయి. 1990 తర్వాత ఇంత త్వరగా ముంబయిని రుతుపవనాలు తాకడం ఇదే తొలిసారని నిపుణులు పేర్కొంటున్నారు.

### ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం

భారీ వర్షాల నేపథ్యంలో ఐఎండీ ముంబయి, థానే, రాయగఢ్, రత్నగిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బీఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. పలుచోట్ల ట్రాఫిక్ జామ్‌లు, లోకల్ రైళ్ల సేవలకు అంతరాయం కలగడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరిస్థితిని సమీక్షిస్తూ, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే 24 గంటలు అత్యంత కీలకమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# చేప ప్రసాదం పంపిణీ తేదీలు ఖరారు

ఉబ్బసం, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి ఉపశమనం కలిగిస్తుందని నమ్మకంతో, ఈ ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ ఏడాది జూన్ నెల 8, 9 తేదీల్లో ఈ చేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు బత్తిని సోదరులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానాన్ని వేదికగా ఎంచుకున్నారు. ఆ రెండు రోజులూ అక్కడే ప్రసాద వితరణ జరగనుంది. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను బత్తిని కుటుంబ సభ్యులు పర్యవేక్షించనున్నారు.

## రాహుల్ గాంధీతో

# మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను పంచుకున్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ తన అర్ధాంగితో కలిసి రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తాను రాహుల్ గాంధీని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారని, కేబినెట్ కూర్పు విషయంలో త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక రాజకీయ, అభివృద్ధి అంశాలపై తాము చర్చించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ వివరించారు.

పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న 'జై బాపు - జై భీమ్' వంటి కార్యక్రమాల గురించి కూడా రాహుల్ గాంధీకి వివరించినట్లు ఆయన తెలియజేశారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విషాదం

కోనసీమ (ప్రశ్న న్యూస్) కోనసీమ జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, కె.గంగవరం మండలం శురుల్లంక గ్రామంలో జరిగిన ఒక శుభకార్యానికి పలువురు యువకులు హాజరయ్యారు. వీరిలో 11 మంది సరదాగా స్నానం చేసేందుకు సమీపంలోని కమినిలంక వద్ద గోదావరి నదిలోకి దిగారు. అయితే, వారు దిగిన ప్రాంతంలో నది లోతు ఎక్కువగా ఉండటంతో అదుపుతప్పి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు.

వారిలో ముగ్గురు అతి కష్టం మీద సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఎనిమిది మంది ఆచూకీ తెలియలేదు. గల్లంతైన యువకులను కాకినాడ, రామచంద్రపురం, మండపేట ప్రాంతాలకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానిక అధికారులు, గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆయన కోనసీమ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గల్లంతైన యువకులను రక్షించేందుకు తక్షణమే అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గాలింపు చర్యల పురోగతిని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.

అలాగే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కూడా కోనసీమ జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీని వీలైనంత త్వరగా కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గల్లంతైన యువకుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. రాత్రి సమయం కావడంతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం ఏర్పడినప్పటికీ, అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలను తాకిన

# నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. తెలుగు రాష్ట్రాలను నైరుతి రుతుపవనాలు తాకినట్టు పేర్కొంది. చాలా ఏళ్ల తర్వాత తొలిసారిగా ఇన్ని రోజులు ముందుగా రుతుపవనాలు తెలుగు నేలను తాకాయి. మధ్యాహ్నం సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా మీదుగా నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోకి ప్రవేశించాయి. గత సీజన్‌లతో పోల్చుకుంటే దాదాపు పదిహేను రోజులు ముందుగానే రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లోకి ఎంట్రీ ఇచ్చాయి. వాతావరణ మార్పులు, నైరుతి రుతుపవనాల రాకపై ఆంధ్రప్రదేశ్ వాతావరణ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలు నైరుతి రుతు పవనాలు విస్తరించాయని అందులో పేర్కొంది. వారం రోజులు ముందే నైరుతి పలకరించాయి. ఈ రుతు పవనాలకు తోడు రాష్ట్రంలో ఒక ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. ఇది ఛత్తీస్‌గఢ్ వరకు విస్తరించి ఉంది. ఈ రెండింటి కారణంగా రాగల 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న వాతావరణ మార్పులతో ఉత్తర, దక్షిణ కోస్తాల్లో తేలికపాటి ఈదురు గాలులు ఉంటాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉత్తర కోస్తాలో చాలా చోట్ల భారీ పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ కోస్తాలో ఒకటి రెండు చోట్ల భారీవర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తెలంగాణలో రెండు రోజుల నుంచి జోరుగా వర్షాలు పడుతున్నాయి. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ,మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ ,వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో మరో నాలుగు రోజుల పాటు వానలు పడనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఈదురుగాలులతోపాటు పిడుగులు పడతాయని వాతావరణ శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు. అనుకున్న సమయాని కంటే ముందుగానే వచ్చిన రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో వాతవరణాన్ని కూల్ చేశాయి. రైతులు కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, మహారాష్ట్రలో రుతుపవనాల ప్రభావంతో జోరుగా వానలు పడుతున్నాయి. వర్షాల కారణంగా ప్రభుత్వాలు అప్రమత్తమై కొన్ని ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటిస్తున్నాయి.

# వైఎస్సార్ కడప ఓకే.. ఎన్టీఆర్ విజయవాడ ఎప్పుడు.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా కూటమి ప్రభుత్వం మార్చుతూ నేడు జీవో విడుదల చేసింది. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోందని వైఎస్ షర్మిల తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం కడప జిల్లాకు వైఎస్ఆర్ కడప జిల్లాగా కాంగ్రెస్ పార్టీయే పేరు పెట్టిందని ఆమె గుర్తుచేశారు. అయితే, టీడీపీ మహానాడులో వైఎస్ఆర్ పేరు ప్రస్తావించాల్సి వస్తుందనే కారణంతో, కార్యక్రమానికి ఒక్కరోజు ముందు హడావిడిగా జిల్లా పేరు మార్చడం వ్యక్తిగతంగా కొంత బాధ కలిగించిందని ఆమె అన్నారు. అయినప్పటికీ, కడప జిల్లా చరిత్ర, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షర్మిల కూటమి ప్రభుత్వానికి ఓ సూటి ప్రశ్న సంధించారు. "కూటమి ప్రభుత్వానికి వైఎస్ఆర్ పేరు మీద కక్ష సాధింపు రాజకీయాలు అజెండా కాదనుకుంటే, పేర్ల మార్పు వెనుక మీకు దురుద్దేశం లేకుంటే, సెంటిమెంట్ ప్రకారం పాత జిల్లా పేర్లు కొనసాగించాలని మీకు కోరిక ఉంటే, విజయవాడ నగరానికి ఎన్టీఆర్ జిల్లాగా కాకుండా, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా పేరు మార్చాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాం" అని ఆమె డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చినప్పుడు, ఎన్టీఆర్ జిల్లాను ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా మారిస్తే తప్పేంటని ఆమె ప్రశ్నించారు. వైఎస్ఆర్, ఎన్టీఆర్ ఇద్దరూ తెలుగు జాతి గర్వించదగ్గ బిడ్డలని, ప్రజల గుండెల్లో ఇద్దరికీ సమాన స్థానం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. ఒకరికి ఒకలా, మరొకరికి మరోలా రాజకీయాలు ఆపాదించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు. పేర్ల విషయంలో ఎలాంటి వివక్ష చూపకుండా, అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని ఆమె కోరారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్డేట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీలు నడుస్తున్న సంగతి తెలిసిందే. పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి దాదాపు 15 నెలలు కావస్తుంది. అయితే ఇప్పటి వరకు మళ్ళీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుంది. గతంలో నిర్వహించాలి అని భావించినప్పటికీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల వంటి అంశాల నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేసిట్లు కాంగ్రెస్ ప్రచారం చేసుకుంది.అలా రోజు రోజుకు ఈ ఎన్నికలు వాయిదా పడుతున్నాయి. దీంతో ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బిగ్ అప్డేట్ వచ్చింది. జూన్ 2న ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### - పంచాయతీ ఎన్నికలపై జూన్ 2న ప్రకటించే ఛాన్స్

తెలంగాణలో స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన సంగతి తెలిసిందే. పదవీకాలం ముగిసి 15 నెలలు కావొస్తుంది. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావాహులు ఆశగా ఎదురుచూస్తున్న పరిస్థితి. అయితే ప్రభుత్వం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో నిరుత్సాహం నెలకొంది. మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక అప్‌డేట్ అయితే బయటకు వచ్చింది. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లోకల్ బాడీఎలక్షన్లపై ప్రకటన వెలువడే అవాకశం ఉ:దని తెలుస్తోంది. అనంతరం జూన్ 5లోగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని తెలుస్తోంది.

### - సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి

ఇకపోతే ఇటీవలే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమీక్షలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది.

### - ఆలస్యం అయితే మరింత నష్టం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకాల వల్ల ప్రజల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మంచి మైలేజ్ వస్తోందని కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు భావిస్తున్నారు.

ఆ మైలేజ్ సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని భావిస్తున్నారు. ఇక ఆలస్యం అయితే మరింత ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని కూడా కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కేంద్రం 15వ ఫైనాన్స్ నిధులు రాకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచిపోయింది. ఇది ఇలాగే జరిగితే రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోవడంతోపాటు మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు.ం

# కేసీఆర్‌పై రేవంత్ బ్రహ్మాస్త్రం

అనుకూల వాతావరణం ఉందని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకత్వంలో నెలకున్న అంతర్గత సమస్యల కారణంగా కేడర్ కు దిశా నిర్దేశం కష్టంగా మారు తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో, జూన్ లోనే ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది.

### ఎన్నికలకు సిద్ధం

కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. ఇక, ఇప్పుడు ఎన్నికలకు వెళ్తే సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం, డిప్యూటీ సీఎం పలు సూచనలు ఇచ్చారు. దీంతో జూన్ 2న ప్రకటన ఆ తరువాత ఎన్నికల కార్యాచరణ మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. అటు బీఆర్ఎస్ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి.

# ప్రమాద భీమా.. రూ.కోటి

మరో కార్మికుడు రమేశ్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులను కూడా ఈ సందర్భంగా అందజేసి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమైందని ఉద్ఘాటించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కార్మికుల కోసం ఇంత గొప్పగా ఆలోచన చేయలేదని ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ఈ ప్రమాద బీమా, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ప్రవేశపెట్టిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. అక్కడ విజయం సాధించిన ఈ పథకాన్ని ఇప్పుడు విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకురావడం ద్వారా కార్మికుల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి రూపాయల పైబడిన ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికులందరిలో ఒక కొత్త భరోసాను నింపుతుందని వారు మరింత అంకితభావంతో పనిచేయడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఈ కొత్త భరోసాతో మరింత అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా విద్యుత్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత చేకూరుతుందని, వారి భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఇటీవల గిగ్ వర్కర్లకు కూడా తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల ప్రమాద బీమాను కల్పించించిన సంగతి తెలిసిందే.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తాననని ప్రకటించారు. చాలా ముందుగానే పార్టీ కార్యక్రమాల కోసం యూకే ఑ యూఎస్ఏకి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని తెలిపారు. నేను తిరిగి వచ్చిన క్షణంలో వారి ముందు హాజరవుతాను. ఏసీబీ అధికారులకు అదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశాననని ప్రకటించారు. కానీ రాజకీయ ప్రతీకార దాహానికి మరియు దానిని సాధించడానికి అతను ఎటువంటి సంకోచం లేకుండా ఏ దిశలోనైనా ఊగుతున్న తీరుకు నేను రేవంత్ రెడ్డిని అభినందించాలని ఎద్దేవా చేశారు. 48 గంటల క్రితం, నేషనల్ హెరాల్డ్ కేసులో డబ్బు సరఫరా చేసినందుకు ఈడీ ఛార్జిషీట్‌లో రేవంత్ రెడ్డి పేరు ఉందని. 24 గంటల తర్వాత రేవంత్ రెడ్డి ప్రధాని మోడీతో సహా బిజెపి అగ్ర నాయకులతో గొడవ పడుతున్నట్లు కనిపిస్తోంది కానీ మనీలాండరింగ్ కేసులో ప్రమేయం ఉన్నందుకు ఒక్క బిజెపి నాయకుడు కూడా రేవంత్ రెడ్డిపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. నాకు ఏసీబీ నుండి నోటీసు వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నాయకుడిగా మరియు మానవుడిగా కూడా విఫలం కావచ్చు కానీ చౌకబారు ప్రతీకార రాజకీయాల్లో తనను తాను నిరూపించుకుంటున్నాడని మండిపడ్డారు. కేటీఆర్ ట్వీట్ ప్రకారం ఇరవై ఎనిమిదోతేదీన ఆయన విచారణకు హాజరు కావడం లేదని అర్థం చేసుకోవచ్చు. అయితే ఏసీబీ ఎలా స్పందిస్తుందన్నది కీలకంగా మారింది.

# "ఒకే దేశం ఒకే ఎన్నిక" ఆచరణ సాధ్యమే

పాలనపై దృష్టి పెట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల అమలును సులభతరం చేస్తుందన్నారు.భారతదేశంలో 1951-52 నుండి 1967 వరకు లోక్‌సభ , రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఏకకాలంలో జరిగాయని, ఈ విధానం కొత్తది కాదని పవన్ స్పష్టం చేశారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అమలుపై అధ్యయనం చేయడానికి కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కూడా కమిటీ ఏర్పాటును సూచించారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి ఈ విధానానికి మద్దతు ఇచ్చారని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దానిని వ్యతిరేకిస్తున్నారని, ఇది విచారకరమని పేర్కొన్నారు. కరుణానిధి తన "నెంజికు నీధి" గ్రంథంలో ఈ విధానాన్ని సమర్థిస్తూ రాసిన విషయాన్ని వ్యతిరేకులు చదవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను గెలిస్తే సూపర్, ఓడితే తప్పుడు అనే విధంగా ఇతర పార్టీలు రెండు రకాల వైఖరి చూపిస్తున్నాయని విమర్శించారు. ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. మనం మొత్తం ఎన్నికల ప్రక్రియలో చిక్కుకున్నామని ఎప్పుడూ ఎన్నికలు వస్తూంటాయన్నారు. మనం నిజంగా అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని తెలిపారు. స్థిరత్వం, ఎన్నికల స్థిరత్వం, రాజకీయ స్థిరత్వం ఉంటే ప్రజాస్వామ్య వృద్ధి, మన దేశ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రసంగంలో తమిళనాడుతో తన వ్యక్తిగత అనుబంధాన్ని ప్రస్తావించారు. తాను తమిళనాడులో పెరిగానని, అక్కడి అనుభవాలు తన జీవితానికి మార్గదర్శకంగా నిలిచాయని, తిరువళ్లువర్, సిద్ధులు, ఎంజీఆర్, మరియు మురుగన్ దేవుడి భూమిగా తమిళనాడును అభివర్ణించారు. సనాతన ధర్మం పైనా పవన్ మాట్లాడారు. ఇది సనాతన ధర్మ భూమి. కానీ సనాతన ధర్మాన్ని తప్పుగా అర్థం చేసుకుంటారని తెలిపారు. అందరూ సనాతన ధర్మాన్ని విమర్శిస్తారు కానీ ఇస్లాం లేదా క్రైస్తవ మతంపై వ్యాఖ్యలు చేయరు. కానీ నిరంతరం హిందూ మతంపై దాడి చేస్తారన్నారు.

# గుజరాత్ వడోదరలో ప్రధాని మోదీ రోడ్ షో

భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు."విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది. భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది. ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు. పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధ్వంసం చేశాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# దేశీయ సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఏపీకి పెద్దపీట

చంద్రబాబు వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్ పరికరాల తయారీకి అనుకూలమైన పర్యావరణాన్ని కల్పించేందుకు ఇప్పటికే సమగ్ర విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నది. ఈ విధానం ప్రకారం, పరిశ్రమలకు అవసరమైన భూమి, విద్యుత్, జలవనరులు, రవాణా సదుపాయాలు, మానవ వనరులు లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టబడుతోంది. ఇది తయారీ సంస్థలకు సరైన వేదికను అందించడమే కాకుండా, అవి స్థిరంగా రాష్ట్రంలో నిలవడానికి అవసరమైన స్థిరతను కల్పిస్తోంది.

### యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు

ఈ విధంగా సౌర విద్యుత్ తయారీ పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రాష్ట్ర యువతకు విశేషంగా ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, పాలిటెక్నిక్ కాలేజీలు, టెక్నికల్ ఇన్స్టిట్యూషన్లతో సహకారంగా అవసరమైన నైపుణ్య శిక్షణను అందించేందుకు చర్యలు చేపట్టబడ్డాయి. తయారీ రంగంలో వినియోగించే టెక్నాలజీకి అనుగుణంగా స్థానికంగా మానవ వనరులను సిద్ధం చేయడం ద్వారా రాష్ట్రంలో యువతకు స్థిరమైన జీవనోపాధిని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడిగా ఉంది. ఇదే విధంగా, ఎగుమతుల ద్వారానే కాకుండా, దేశీయ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న మరియు మధ్యతరహా తయారీ సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహాలు ఇవ్వడం జరుగుతున్నది.

### ఆంధ్రప్రదేశ్ పాత్ర - హరిత భారత్ లక్ష్యంలో కీలక

దేశం సాధించాలనుకున్న హరిత ఇంధన లక్ష్యం పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా శక్తి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. శక్తి రంగంలో ఆధారపడే విదేశీ దిగుమతులను తగ్గించి, దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థికంగా కూడా స్వయం సమృద్ధిని సాధించడం వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి మరింత మంది గ్లోబల్ తయారీదారులను ఆకర్షించాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే పలు అంతర్జాతీయ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ముందుకు రావడం ఈ దిశగా నడుస్తున్న పురోగతిని సూచిస్తున్నది.

# లోకేష్‌కు ప్రమోషన్



## - టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కబోతుందా.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. దీంతో, రాజకీయంగా కొత్త నిర్ణయాలకు టీడీపీ అధినాయకత్వం సిద్దం అవుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ తొలి మహానాడుకు భారీగా ఏర్పాట్లు చేసారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడు వేదికగా కీలక నిర్ణయాలను ప్రకటించనున్నారు. టీడీపీలో నారా లోకేష్‌కు కీలక పదవి అప్పగించేందుకు మహానాడు వేదికగా నిలవనుంది. ప్రభుత్వంలో ప్రమోషన్‌కు సమయం ఉండటంతో.. ముందుగా పార్టీలో ప్రమోషన్ దాదాపు ఖరారైంది.

### - మహానాడు వేదికగా

కడప వేదికగా మూడు రోజుల పాటు టీడీపీ మహానాడు జరగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు చేసారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న వేళ మహానాడులో తీసుకునే రాజకీయ నిర్ణయాల పైన ఆసక్తి కనిపిస్తోంది. ఇప్పటికే ఈ బాధ్యతలను పార్టీ సీనియర్లకు అప్పగించారు. కాగా, మంత్రి లోకేష్‌కు పార్టీలో – ప్రభుత్వంలో ప్రమోషన్ ఇవ్వాలని కొంత కాలంగా పార్టీ నేతల నుంచి డిమాండ్ వస్తోంది. డిప్యూటీ సీఎం హోదా ఇవ్వాలనే డిమాండ్ పైన వివాదం కొనసాగింది. లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే టీడీపీ నేతల డిమాండ్ పైన జనసేన నేతలు విభేదించారు. దీంతో, ఈ అంశం ఎవరూ ప్రస్తావన చేయవద్దని టీడీపీ ఆదేశించటంతో ఆ చర్చ ఆగిపోయింది.


### - లోకేష్ కు పట్టం

కాగా, ఇప్పుడు పార్టీలో కీలక బాధ్యతల పైన డిమాండ్ వినిపిస్తోంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి(వర్కింగ్ ప్రెసిడెంట్)గా ఆయనకు బాధ్యతలు అప్పగించాలని టీడీపీ శ్రేణుల నుంచి అధిష్ఠానంపై పెద్దఎత్తున ఒత్తిడి వస్తోంది. పార్టీ అధినేతగా – సీఎం బాధ్యతల్లో చంద్రబాబు బిజీగా ఉండటంతో పార్టీ నిర్వహణ ఇక లోకేష్‌కు అప్పగించాలనే చర్చ వినిపిస్తోంది. 2014–19 కాలంలో పార్టీని విస్మరించిన కారణంగానే 2019 ఎన్నికల్లో ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. పూర్తిగా ప్రభుత్వంపైనే దృష్టి పెడితే పార్టీ దెబ్బతింటుందని, పార్టీ కార్యకలాపాలకు కూడా నిర్ణీత సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీకి కచ్చితంగా సమయం కేటాయిస్తామని ఆయన చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు అది కూడా సాధ్యం కావడం లేదు.

### - మారుతున్న పరిస్థితులు

క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్లో వేగంగా మార్పు కనిపిస్తోంది. పార్టీ పైన దృష్టి పెట్టకపోతే 2014– 2019 అనుభవాలు పునరావృతమవుతాయని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.
దీంతో, పార్టీ నుంచి సరికొత్త ప్రతిపాదన వస్తోంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాలని జిల్లాల నుంచి వస్తున్న డిమాండ్. దీని పైన చంద్రబాబు ఆలోచన ఏంటనేది వెల్లడి కావాల్సి ఉంది. కడపలో మూడ్రోజులపాటు జరిగే మహానాడులో ఈ అంశంపై లోతుగా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పార్టీ నేతలు మాత్రం లోకేష్‌కు కొత్త బాధ్యతలు ఖాయమని చెబుతున్నారు.

# హాస్పిటళ్లలో అగ్నిప్రమాద భద్రతా తనిఖీలు



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవలి కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని,నిజామాబాదు జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, (ఐ పీ ఎస్) ఆదేశాల మేరకు, అగ్ని ప్రమాదాలు,ఇతర అత్యవసర పరిస్థితులపట్ల హాస్పిటళ్లలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేయడమైంది.

### - బృందం సభ్యులు

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, జిల్లా అగ్నిమాపక శాఖ, నిజామాబాద్ పోలీసు శాఖ ప్రతినిధులు.

### - తనిఖీ చేయబడినా హాస్పిటళ్లు

1) ప్రుడెన్స్ హాస్పిటల్
2) టక్స్ హాస్పిటల్,
3) మెడికోవర్ హాస్పిటల్

బృందం ప్రతి హాస్పిటల్ లో ప్రామాణిక తనిఖీ జాబితా (చెక్ లిస్ట్)ఆధారంగా పరిశీలనలు జరిపింది. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించబడ్డాయి, ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాల నిర్దిష్టత,సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నట్టు వెల్లడైంది. గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించబడింది.

## ఆపరేషన్ సిందూర్ కు

# మద్దతుగా ధర్పల్లిలో తిరంగ్ యాత్ర

### - మీ సేవలు మరువలేే పార్టీలు కాదు పంతాలు కాదు భారతీయులం అందరం - జవానులకు మద్దతుగా ఉంటామని ప్రతిజ్ఞ





ధర్పల్లి (ప్రశ్న న్యూస్) ఆల్ కమిటీ ధర్పల్లి ప్రజలు, సిరికొండ, ఇందల్వాయి నాయకులు తిరంగ యాత్రలో పాల్గొన్నారు.ఈ యాత్రలో నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ తిరంగ జెండాను చేత పట్టుకొని భారత బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు సలాం చేస్తూ మీ సేవలు మరువలే పార్టీలు కాదు పంతాలు కాదు భారతీయులం అందరం నీకు సపోర్టుగా మమ్మల్ని మీ ప్రాణాలు అర్పించి రక్షిస్తున్నందుకు మీకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కాశ్మీర్ యాత్రకు వచ్చిన యాత్రికులను అక్కడి తీవ్రవాదులు మతం అడిగి ఇప్పటివరకు మతం అడగకుండానే దాడులు చేస్తుండేవారు ఇప్పుడు మాత్రం మతం అడిగి చెప్పరాకపోతే చెడ్డీ చూసి మరి చంపారు అయ్యా నా భర్తను చంపారు నన్ను కూడా చంపండి అంటే మోడీకి చెప్పుకోండి అని అంటూ వెళ్లిన వారికి మోడీ ఇద్దరు మహిళలని పంపిస్తే 23 నిమిషాలలో మోడీకి చెప్పుకోండి అన్న వారిని ఆయుషు తీసేసారు. పాకిస్తాన్ అంటే ముస్లింలని అనుకుంటారు ముస్లింలు కూడా భారతదేశంలో ఉన్నారు. అందుకని భారత సైన్యం దాడి చేసింది ఉగ్రవాదుల పైన కాబట్టి భారతీయులందరూ ఒకే తాటిపై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పద్మారావు నక్క రాజేశ్వర్ సిరికొండ బిజెపి మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ఇందల్వాయి బిజెపి మండల అధ్యక్షుడు నాయుడు రాజన్న, ధర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్, కనుక గంగారెడ్డి నరేష్ గౌడ్, మురళీ గౌడ్, కూర గంగన్న, తదితరులు పాల్గొన్నారు

# నోరు విప్పిన సిరాజ్

### – దేశవ్యాప్త పేలుళ్ల కుట్ర కేసులో కొనసాగుతున్న విచారణ..!

**విశాఖపట్నం** ఉగ్ర కేసులో నిందితుడు సిరాజ్ పోలీసులకు గుట్టు విప్పుతున్నాడు. పోలీసుల విచారణలో వెలుగులోకి కీలక విషయాలు వస్తున్నాయి. సిరాజ్ను పోలీసులు, ఎన్ఐఏ ఐదు రోజులుగా విచారిస్తున్నారు. తన గ్రూపులోని సభ్యుల వివరాలను సిరాజ్ బయటపెట్టాడు. పరారీలో ఉన్న అహిం గ్రూప్కు చెందిన 12మంది సభ్యుల కోసం గాలింపులు మొదలయ్యాయి. 12 మందిని మానవబాంబులుగా తయారుచేశారని అనుమానాలు వస్తున్నాయి. వరంగల్కు చెందిన ఫర్హాన్, యూపీకి చెందిన బారాదర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. సిరాజ్, సమీర్ ముంబైకి వెళ్లి 12 మందితో సమావేశమైనట్లు గుర్తించారు. ఆ ముంబై సమావేశం వివరాలు తెలుసుకుంటున్నారు అధికారులు.

# సి.ఎం పర్యటన నేపథ్యంలో సమర్ధవంతంగా బందోబస్తు విధులు చేపట్టండి

### - బందోబస్తు విజయవంతమయ్యేలా సమష్టిగా కృషి చేయండి

### - పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ దిశా నిర్దేశం



**బద్వేలు:** ఈ నెల 27, 28, 29 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి శఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు వి.ఐ.పి లు, మంత్రులు 'మహానాడు' లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ అన్నమయ్య జిల్లా ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు , సి.ఐ.డి ఎస్.పి శ్రీధర్ నార్కోటిక్స్ ఎస్.పి నగేష్ తో కలిసి మధ్యాహ్నం సి.కె దిన్నె పరిధిలోని మహానాడు వేదిక, జయరాజ్ గార్డెన్స్ హాలు, మాధవి కన్వెన్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, ఇతర వి.ఐ.పి లు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు చేపట్టాల్సిన బందోబస్తును సెక్టార్ల వారీగా విభజించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రూపొందించిన బందోబస్తు ప్రణాళికను వివరిస్తూ సెక్టార్ల వారీగా విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, క్లియరెన్స్, తదితర సెక్టార్ల అధికారులకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ వివరించారు. సమావేశంలో జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన డి.ఎస్పీలు,సి.ఐ లు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడులో శ్రీ బాగ్ ఒప్పందం గురించి చర్చించాలి

### - 2014 విభజన హామీలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి...

### - రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )** శ్రీ బాగ్ ఒడంబడిక అనేది 16 నవంబర్ 1937న ప్రత్యేక ఆంధ్ర సమయంలో కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల రాజకీయ నాయకుల మధ్య జరిగిన ఒక భారతీయ ఒప్పందం. అప్పటి ఆంధ్ర నాయకుల వైఖరి కారణంగా అభివృద్ధి సమస్యలకు సంబంధించిన శ్రీ బాగ్ ఒప్పందం రాయలసీమ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన అంశం అని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సాగునీటిపారుదల అభివృద్ధి: వెనకబడ్డ రాయలసీమ ప్రాంతం కోస్తా ప్రాంతంతో సమానమయ్యే వరకు సాగునీటి సరఫరా విషయంలో రాయలసీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. 1937 నవంబర్ 16న మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావు గారి శ్రీబాగ్ రెసిడెన్స్‌లో ఈ ఒప్పందం కుదిరింది ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై అప్పటి ఆంధ్ర నాయకుల వైఖరి కారణంగా రాయలసీమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అభివృద్ధి సమస్యలను పరిష్కరించడం ఈ ఒప్పందం యొక్క ప్రధాన లక్ష్యం,కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల నాయకులు ఈ ఒప్పందంలో భాగస్వాములు అయ్యారు, అయితే ఇంతవరకు శ్రీ బాగ్ ఒప్పందం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ అభివృద్ధి పైన రాయలసీమ కరువు పైన మాట్లాడకపోవడం సిగ్గు చేటు అందరూ రాయలసీమ ముఖ్య మంత్రులు అయినప్పటికీ ఈ ప్రాంతంపై స్పందించకపోవడం రాయలసీమను మోసం చేసినట్టేనని వారు తెలియజేశారు, రాయలసీమకు గత 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఏ ముఖ్యమంత్రి వచ్చినా రాయలసీమ ప్రాంత డిమాండ్లను ఎటువంటి పరిశ్రమలు కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కానీ నిర్మించడంలో వెనుకడుగు వేస్తూ ఇక్కడి ఓట్లు సీట్లను మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా 2014 రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చకపోవడం ఈ ప్రాంత నిరుద్యోగులను అన్యాయం చేసినట్టేనని వారు విమర్శించారు, ఇచ్చిన హామీ ప్రకారం వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పి 11 సంవత్సరాల గడుస్తున్నా ఇంతవరకు రాయలసీమ ప్రాంతం గురించి కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమైన విషయం అని వారు విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటిని పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రాయలసీమమలో పెట్టాల్సిన స్టీల్ ప్లాంట్ కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించి ఈ ప్రాంత ముఖ్యమంత్రిగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, చట్టసభల్లో ఏక్కడే గాని రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ విభజన హామీల గురించి మాట్లాడిన దాఖలాలు లేవని ఇప్పటికైనా కూటమి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి రాయలసీమ ప్రజల ఓట్లు సీట్ల కోసమే కాకుండా ఇక్కడి ప్రజల ఆకాంక్ష శ్రీ బాగ్ ఒప్పందం ఏదైతే ఉందో విభజన హామీలు కానీ వాటిని అమలు చేసి రాయలసీమను అభివృద్ధి చేసి ఈ ప్రాంత నిరుద్యోగం వలసలను కరువు ఆత్మహత్యలను అరికట్టాలని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

# రిమాండ్ కు కాకాణి

### – నెల్లూరు సెంట్రల్ జైలుకు కాకాణి



**వెంకటగిరి** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి వెంకటగిరి మున్సిపల్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో అయనను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. అక్రమ మైనింగ్ వ్యవహారం లో కేసు ఎదుర్కొంటున్న కాకాణి నీ పోలీసులు ఆదివారం బెంగుళూరు లో అరెస్ట్ చేసారు. సోమవారం ఉదయం జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీ నుండి మాజీ మంత్రి కాకాని ని వెంకటగిరి తరలించారు. ప్రత్యేక పోలీస్ బలగాలు మధ్య వెంకటగిరి కి తరలింపు జరిగింది.

# రౌడీలను తలపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులపై లాఠీచార్జీ అమానుషం**

**- బిఆర్ఎస్ నాయకులకు ఒక తీరు..! కాంగ్రెస్ నాయకులకు ఒకలా వ్యవహరిస్తున్న పోలీసులు..!!**

**- ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే :సుంకె రవిశంకర్**



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) పాలన చేతకాక కేటీఆర్ కార్యాలయంపై దాడి చేస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా... మీ ఎంపీల ఆఫీస్ లలో ముఖ్యంగా రాహుల్ గాంధీ ఆఫీస్ లో ప్రధానమంత్రి మోదీ ఫోటో ఉందా అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గుర్తు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ " "డైవర్షన్ పాలిటిక్స్"లకు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారని, ఆయన స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని అని అన్నారు. క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని రవిశంకర్ పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

## దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కేసీఆర్ కుటుంబం వెల్లడించాలి

**- సిఎల్పీ మీడియా పాయింట్ లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**హైదరాబాద్** పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారతో పరిపాలన చేశారు. కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా తో తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విమర్శించారు. కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి. తన కన్న కూతురికే టైం ఇవ్వలేదు, పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డవాళ్లను కూడా బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. ఇంటి దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కోవర్టుల గురించి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేదు. ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెడితే కూడా ప్రజల తరఫున అందుబాటులో లేదు ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అవసరంలేదు. మూడు నెలల్లో, గవర్నమెంట్ పడిపోతుందన్న కెసిఆర్ కుటుంబమే పడిపోతుంది. రేవంత్ రెడ్డి సర్కార్ ను కవచం లా కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నామని అన్నారు.మాకు ప్రజలు అండగా ఉన్నారు. కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు అని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలి. సీఎం నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నందుకు రాజీనామా చేయాలా..? బీఆర్ఎస్ నా పార్టీ నుంచి ఎంత మందిని మెడ పట్టి గెంటారో తెలియదా..? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కి అభ్యర్థులు లేరు. మీరు చేసిన అప్పులకు నెలకి 6,500 కోట్లు వడ్డీ కడుతున్నాంమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాజినామ ఎందుకు చేయాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినందుకు రాజినామా చేయాలా. 500కే సిలిండర్ ఇచ్చినందుకు రాజీనామా చేయాలా. రేషన్ కార్డులు సన్నబియ్యం ఇచ్చినందుకు రాజీనామా చేయాలా రైతన్నలకు రుణమాఫీ చేసినందుకు రాజీనామా చేయాలా. తెలంగాణలో ఉన్న యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి ఇవ్వబోతున్నందుకు రాజీనామా చేయాలా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు వింటుంటేనే మీ ఇంట్లో నిద్ర కూడా పట్టడం లేదు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన రోజున ఉన్న ఆల నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు అలాంటి ఎందరునో నాయకులను బయటకు పంపిన చరిత్ర మీది. ఈటల రాజేందర్, రాజయ్యను బయటికి పంపింది నిజం కాదా. అధికారంలో వచ్చిన తర్వాత 70 రోజులు క్యాబినెట్ లేకుండా పరిపాలన చేసింది మీ అయ్యా కాదా. సిగ్గు శరం లేకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారు. ప్రజలలో పార్టీ బతుకుంది అని చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మీలాంటి అహంకారం పాలన తెలంగాణ ప్రజలకు అవసరం లేదని అన్నారు.

## రోహిణి కార్తె ప్రారంభం..

**- రోళ్లు పగిలే ఎండల్లేవు**

**- ఈ సారి వేసవికాలం వర్షాకాలంలా మారింది.**

**బ్రహ్మంగారిమఠం** క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు పరిస్థితులే మారిపోయాయి. నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయని నానుడి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది.మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయేమోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## మరొకరి పరిస్థితి విషమం

**- ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్**

**ఖమ్మం** ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ ఓ వ్యక్తి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో సోదాలు కొనసాగాయి. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావుద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి సబ్ రిజిస్ట్రార్ అరుణ పట్టుపడింది. ఏసీబి డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి జరిగింది. మొత్తం రూ 50 వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలకు అంగీకారం తెలిపింది. లంచం తీసుకుంటున్నప్పుడు దొరికిపోయింది.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

**నల్గొండ** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజలే ముందుకు రావాలన్న సంకల్పంతో తెలంగాణ పౌర స్పందన వేదిక నిర్వహిస్తున్న ప్రచార జాతకు నల్గొండలో శుభారంభం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్కేజీ తరగతులు కూడా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు అలుగుబెల్లి నర్సిరెడ్డి. నల్గొండలో ప్రారంభమైన ప్రచార జాత అన్ని జిల్లాల్లో కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి సమాజం భాగస్వామ్యం కావాలని, పిల్లలు మంచి విద్య పొందాలంటే ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.


## కడప మహానాడులో "స్వచ్ఛ మహానాడు" కోసం క్లీనింగ్ & బ్యూటిఫికేషన్ ఏర్పాట్లను మంత్రి బృందం సమీక్ష

**- స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు.**

**కడప :** రాబోయే మహానాడు సమావేశానికి సంబంధించి కడపలో జరుగుతున్న క్లీనింగ్ & బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను రాష్ట్ర మంత్రివర్యులు పరిశీలించారు. "స్వచ్ఛ మహానాడు" కార్యక్రమానికి డ్రెస్ కోడ్ జాకెట్‌లను మంత్రులు ధరించి కార్యకర్తలు అనుసరించవలసిన విధివిధానాలను తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు కడప మహానాడు కార్యక్రమాన్ని మరింత శుభ్రమైన, ఆకర్షణీయమైన వేదికగా మార్చేందుకు అన్ని చర్యలు చేపట్టబడుతున్నాయని వారు వెల్లడించారు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు గారు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు, స్వచ్ఛంద్ర చైర్మన్ పట్టాభిరామ్ గారు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు గారు, రుద్రరాజు పద్మరాజు గారు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించి మహానాడును విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# నన్ను గెలికినా..ఇరిటేట్ చేసినా జగన్‌కే నష్టం

**- వైసీపీకి విజయసాయిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్**



అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వైసీపీకి ద్రోహం చేశారని టీడీపీ నేతలతో కలవడం నమ్మక ద్రోహం కాదా అంటూ ఆ పార్టీప్రశ్నించింది. ఈ మేరకు విజయసాయిరెడ్డి టీడీపీ నేత టీడీ జనార్ధన్ రెడ్డిని కలిసినట్లు ఓ వీడియోను వైసీపీ తన సోషల్ మీడియాలో పోస్టు చేసిది. మద్యం కుంభకోణంపై సీఐడీ విచారణకు కొన్ని గంటల ముందు తాడేపల్లి పార్క్ విల్లాలో విల్లా నంబర్ 27లో రహస్య సమావేశం ఏర్పాటు చేశారంటూ వైసీపీ ఆ వీడియోలో ఆరోపించింది. అయితే వైసీపీ ఆరోపణలను విజయసాయిరెడ్డి కొట్టి పారేశారు. తాను మౌనంగా ఉండటం వైసీపీ కోటరీకి నచ్చడం లేదని అందుకే తనపై వైసీపీ సోషల్ మీడియాలో అబద్ధపు పోస్టులు పెట్టారు అని విజయసాయిరెడ్డి ఆరోపించారు.

**- నేను మౌనంగా ఉండటం కొందరికి నచ్చడం లేదు**

టీడీపీ నేతలతో తాను భేటీ అయ్యానంటూ వైసీపీ విడుదల చేసిన ఓ వీడియోపై మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'నేను మౌనంగా ఉండడం వైసీపీలో కోటరీకి నచ్చడం లేదు. అందుకే నాపై వైసీపీ సోషల్ మీడియాలో అబద్ధపు పోస్టులు పెట్టారు. నన్ను కెలకటం మరియు ఇరిటేట్ చేయటం వల్ల నేను తప్పనిసరి పరిస్థితుల్లో రియాక్ట్ అవుతున్నాను. నా రియాక్షన్ వల్ల జగన్‌కి నష్టం కలగాలని నమ్ముతున్నవారే నన్ను రెచ్చగొట్టే పనిలో ఉన్నారు. రాజకీయ అనుభవం లేని ఈ కోటరీ అనాలోచిత చర్యల వల్ల పార్టీలో నంబర్ 2 ప్రాధాన్యత కావాలనుకుంటున్న వారికి ప్రయోజనం ఉండవచ్చేమో కానీ జగన్‌కి ఎలాంటి ప్రయోజనం ఉండదు'అని మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు.

**- కోటరీ వారే నాకు వెన్నుపోటు పొడిచారు**

'నాకు సంబంధం లేని స్కాముల్లో మరోసారి నన్ను బలి పశువును చేద్దాం అని కోటరి నిర్ణయించుకున్నందున నన్ను అంతకు ముందు నుంచి 4 ఏళ్ళుగా అవమానిస్తున్నందున లేని అభాండాల్ని నా నెత్తిన మరోసారి వేసుకోలేక బయటకు వచ్చాను'అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. '2011 లో 21 కేసులు పైన వేసుకున్న నేను 2025 లో కూడా జగన్ అడిగి ఉంటే (కోటరీ ద్వారా రుద్దే ప్రయత్నం చేయకుండా) సంబంధం లేకున్నా భాద్యత తీసుకుని ఉండేవాడినేమో. కోటరీ వారే నాకు వెన్నుపోటు పొడిచారు. 3 తరాలుగా అ కుటుంబానికి సేవచేసిన నన్ను కోటరీ మాటలు నమ్మి జగన్ పక్కన పెట్టారు. ఎవరో కోటరీ చేసిన నేరాలను తన నెత్తిన వేసుకుంటే సాయిరెడ్డి మంచోడు అలా చేయకుంటే చెడ్డవాడు అవుతాడా? అలా చేయకుంటే వెన్నుపోటు దారుడు అవుతాడా? అలా చేయకుంటే టీడీపీకి అమ్ముడు పోయిన మనిషి అవుతాడా ?'అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

**- ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లిన వీడియో అది**

వైసీపీ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియోపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వివరణ ఇచ్చారు. ఆ వీడియో వాస్తవమేనని అన్నారు. 'నేను ఘట్టమనేని ఆది శేషగిరిరావు ఇంటికి వెళ్ళా నాకు స్వర్గీయ కృష్ణ కుటుంబానికి రెండు దశాబ్దాల అనుబంధం. అందరూ నా కుమార్తె వివాహానికి వచ్చారు. అదే సమయంలో టీడీ జనార్ధన్, వారి ఇంటికి వస్తున్న విషయం నాకు తెలియదు. మా ఇద్దరి మధ్య ఎలాంటి చర్చలు జరగలేదు'అని విజయసాయిరెడ్డి వివరణ ఇచ్చారు . 'నేను ఈ జన్మకు టీడీపీలో చేరటం లేదని ముందే చెప్పా. కలవాలని అనుకుంటే బహిరంగంగానే నారా లోకేశ్‌ని, చంద్రబాబునే కలుస్తాకానీ వేరేవాళ్ళతో ఎందుకు చర్చిస్తాను. వారు గతంలో రాజకీయ ప్రత్యర్థులు. ఇప్పుడు కాదు. ఎందుకంటే ఇప్పుడు నేను రాజకీయాల్లో లేను. లిక్కర్ స్కామ్ లేదని జగన్ అంటుంటే ఆ స్కాం రహస్యాలు టీడీపీతో మాట్లాడటానికి నేను ఆ పార్టీ నాయకుల్ని కలిశా అని జగన్ కోటరీ అంటున్నారు. మరి స్కామ్ లేనప్పుడు నేను ఏం చర్చిస్తాను. స్కాం గురించి సిట్ విచారణలో ఏ1 గురించి చెప్పానే కానీ వేరే ఎవ్వరిని నేను ప్రస్తావించలేదు'అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు.

**- అసలేం జరిగింది?**

వైసీపీ వర్గాల విశ్వసనీయ సమాచారం మేరకు మద్యం కుంభకోణంలో విచారణ జరగడానికి ముందు విజయసాయిరెడ్డి తాడేపల్లిలోని పార్క్ విల్లాలో ఉన్న విల్లా నంబర్ 27కు వెళ్లారు. ఆ తర్వాత కేవలం 13 నిమిషాల్లోనే టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్ధన్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. వీరిద్దరి మధ్య దాదాపు 45 నిమిషాల పాటు అత్యంత గోప్యంగా చర్చలు జరిగాయి'అని వైసీపీ ఆరోపించింది. ఆ విల్లా వద్దకు తొలుత విజయసాయిరెడ్డి వెల్లడం ఆ తర్వాత టీడీ జనార్ధన్ రావడం ఉంది. విజయసాయిరెడ్డి అమ్ముడు పోయాడనడానికి పక్కా ఆధారాలు ఇవిగో అంటూ వైసీపీ ఎక్స్ వేదికగా ఊదర గొడుతుంది. ఈ ఆరోపణలకు ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

# దెయ్యాలకు అధిపతైన కేసీఆర్ దేవుడెలా అవుతాడు.?

**- ఆ దెయ్యాలను పొలిమేరల నుంచి తరిమికొట్టాలన్న భట్టి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు? దెయ్యాలను రాష్ట్ర పులి మేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అచ్చంపేటలో సోమవారం పలు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి మరికొన్ని సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అని ఆయన కూతురు కవిత ఇప్పుడు చెబుతుంది కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజలు ఈ దయ్యాలను వదిలించుకొని రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వరుస సంక్షేమ పథకాలు, ఉద్యోగ, స్వయం ఉపాధి కార్యక్రమాలతో బాగుపడుతున్నారు , తన దగ్గరకు ఎవరూ రావడం లేదని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు వారు రాష్ట్రాన్ని లూటీ చేశారు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- 100 మంది కేసీఆర్‌లు అడ్డొచ్చినా తెలంగాణ ప్రగతి ఆగదు**

'మేం తెచ్చిన ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్‌గా మిగులుతుంది. వందమంది కేసీఆర్లు అడ్డం వచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఆగదు. కులగనను విజయవంతంగా ఎలా పూర్తి చేశారు అని దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను అడుగుతున్నాయి'అని డిప్యూటీ సీఎం వివరించారు. '10 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశాం. ఇంకా కొన్ని మిగిలిపోతే ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించామన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగం వస్తుంది ఫలితంగా గౌరవం కూడా వస్తుంది అని కోరి కొట్లాడి రాష్ట్ర యువత ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. కోరి తెచ్చుకున్న రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు పాలించిన కేసీఆర్ ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. మేము అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కలను సాకారం చేశాం అన్నారు. 57 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30,000 ఉద్యోగాలు ప్రాసెస్లో ఉన్నాయని తెలిపారు. అర్హత ఉండి ఉద్యోగం రాని యువత కోసం 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

**- కేసీఆర్ నీకు దుఃఖం ఎందుకు?**

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నందుకా.? సన్నధాన్యం రైతులకు 500 బోనస్ ఇస్తున్నందుకా.? అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమర్క ప్రశ్నించారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల కాలంలో వాయిదాల పద్ధతిన మాఫీ చేస్తే అది ఆనాడు బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరంభంలోనే ఒకేసారి రూ.22 వేల కోట్ల రైతు రుణమాఫీ విజయవంతంగా పూర్తి చేసాం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులే కాదు భూమిలేని కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు అందిస్తున్నాం అని చెప్పుకొచ్చారు. రూ. 2,000 అదనంగా పెంచి రైతు భరోసా ఇస్తున్నందుకు చూడలేక ఫామ్ హౌస్‌లో పడుకున్న కేసీఆర్ కన్నీరు పెడుతున్నారు. ఇదెక్కడి న్యాయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు.

**- 6.70 లక్షల ఎకరాలకు సోలార్ కరెంటు**

ప్రజలు ఆర్థికంగా నిలబడేలా ప్రతి కార్యక్రమం చేపడుతున్నామని నిన్న అచ్చంపేటలో 12,600 కోట్లతో నల్లమల డిక్లరేషన్ చేశాం ఈ దేశ చరిత్రలో ఎవరు ఇప్పటివరకు ఈ ఆలోచన చేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సామాజిక తెలంగాణ కావాలని రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అలాంటిది గిరిజనుల గురించి గత పది సంవత్సరాల్లో కేసీఆర్ ఒక్కసారైనా ఆలోచన చేశారా.?వారి పాలనలో గిరిజన మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టిన సంఘటనలు ఉన్నాయన్నారు. మేం అధికారంలోకి రాగానే ఇందిరా సౌర గిరి జల వికాసం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలి ఇచ్చిన 6.70 లక్షల ఎకరాలకు సోలార్ కరెంటు, పప్పు సెట్లు, డ్రిప్పు స్ప్రింక్లర్లను వినియోగించి ఉద్యాన శాఖ ద్వారా ఉచితంగా అవకాడో, వెదురు నిమ్మ వంటి మొక్కలను ఉచితంగా గిరిజన రైతులకు అందిస్తున్నాం అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేలా అడవిని రక్షించే ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం**

మన బిడ్డలు బాగా చదువుకోవాలని వసతిగృహాలకు పంపితే పది సంవత్సరాలు పాలించిన గత పాలకులు ఒక్కరోజు కూడా డైట్ చార్జీలు పెంచలేదు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్, రెండు వందల శాతం కాస్మోటిక్స్ చార్జీలు ఉంచామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పుట్ట లేకపోయామని ఇతర రాష్ట్రాల వారు బాధపడేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాలు విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను రూ.200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు ఇతర వర్గాలు అంతా ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో చదువుకునేలా యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నాం అని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బిల్లు గృహ జ్యోతి పథకంతో రాష్ట్రంలో 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా పోయిందని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని చేతికి ఇస్తే ఆనాడు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఆలోచన కెసిఆర్ ఎందుకు చేయలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు.

**- కేసీఆర్ వల్ల తెలంగాణకు కరెంట్ రాలేదు**

'సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు మిగులు విద్యుత్తు అందిస్తాం, ఇతర రాష్ట్రాలకు విద్యుత్తును అమ్మే స్థాయికి ఎదుగుతాం'అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో అంచనాలకు మించి 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేసాం, రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుంది. మరో 50 సంవత్సరాలకు కరెంటు డిమాండ్ ప్రణాళికలను తయారు చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. 2029 – 30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంటు ఉండదని ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ నిండు సభలో అన్నారు. నాడు సీఎల్పీ నేతగా ఉన్న తాను కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులు తప్ప కేసీఆర్ చేసింది ఏంటని అడిగారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణకు 4 శాతం అదనంగా విద్యుత్ ఇవ్వాలని నాడు యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ నిబంధన పెట్టడంతో రాష్ట్రానికి కరెంటు వచ్చింది తప్ప కేసీఆర్ వల్లనో ఆయన మంత్రివర్గం వలన కరెంటు ఈ రాష్ట్రానికి రాలేదని తాను ప్రతిపక్ష నేతగా ఛాలెంజ్ చేశానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

**- పదేళ్లలో కేసీఆర్ నాలుగు ఇండ్లు కూడా నిర్మించలేకపోయారు**

ఎంతటి ఆర్థిక భారం అయినా సరే రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం. కేసీఆర్ 10 సంవత్సరాల్లో నాలుగు ఇల్లు కూడా ఎందుకు నిర్మించలేకపోయారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల ఖర్చు భారం తగ్గించేందుకు రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటల ఉచిత కరెంటు అందజేస్తున్నాం, రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు రూ.12,500 కోట్లు చెల్లిస్తుంది ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జనాభాలో సగ భాగం ఉన్న మహిళలను పదేళ్లలో కేసీఆర్ ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని చెప్పుకొచ్చారు. ఈ లక్షణలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించామని తెలిపారు. పదేళ్లలో ఎంతమంది డ్వాక్రా సభ్యులకు కేసీఆర్ వడ్డీ లేని రుణాలు ఇచ్చారు? వారు ఈ రాష్ట్రంలో భాగం కాదా? వారు బాగుపడాలని ఏనాడైనా కేసీఆర్ ఆలోచన చేశారా? మహిళలు ఆర్థికంగా ఎదిగితే కేసిఆర్ కు దుఃఖం వస్తుంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

**- సంపద సృష్టిస్తాం..ప్రతిపక్ష పేదలకు పంచుతాం**

సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదలకు పంచుతాం, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ఆలోచన అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ ప్రాజెక్టు జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనే డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మూడు నెలలు ఆరు నెలలు రెండు సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసినట్టు అచ్చంపేట నియోజకవర్గం లో 45వేల పంపుసెట్ల కు సోలార్ పవర్ ఏర్పాటు చేయడంపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం 10 కాలాలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వండి

**- చెదలు సత్యనారాయణ**

**- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు డాక్టర్ అంజన్ కుమార్ కు వినతి పత్రం సమర్పణ**



వేములవాడ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు డాక్టర్ అంజన్ కుమార్ విచ్చేయగా కథలా పూర్ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చెదలు సత్యనారాయణ కు అవకాశం ఇవ్వాలని కోరుతూ అందరూ ఏకతాటిపై వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో నూతన జిల్లాలు ఏర్పాటు సమయంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరగా అప్పటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అందరు కూడా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని కోరగా తాను తప్పుకొని లక్ష్మణ్ కుమార్ కు అవకాశం ఇవ్వడం జరిగిందని ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని కోరుతూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు డాక్టర్ అంజన్ కుమార్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కథలా పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ తొట్ల అంజయ్య కల్లెడ గంగాధర్ మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై రాజా కుమార్‌కు భాజపా నేతల అభినందనలు



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్‌ను భాజపా మండలాధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు ఆధ్వర్యంలో సోమవారం భాజపా నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఎస్సై ని కలిసిన వారిలో మండల భాజపా అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు, మాజీ భాజపా మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహాచారి, నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, గంగిపెల్లి స్వామి కుమార్, సూదుల సాయి కుమార్, సవనపెల్లి అనిల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా భాజపా మండలాధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ "మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కృషి అభినందనీయమని, నూతన ఎస్సై రాజ్ కుమార్ ప్రజలతో మమేకమై మండల పౌరులకు ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఆపద్బాంధవులుగా..ఆది..!

### తక్షణ వైద్యానికి విప్ ఆది శ్రీనివాస్ ఆదరణ..!!

**- ముగ్గురు రోగులకు రూ.5.50 లక్షలు ఎల్.ఓ.సీ. అందజేత**

**- బాధిత కుటుంబాలు విప్ ఆది కి ప్రత్యేక కృతజ్ఞతలు**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపద్బాంధవులుగా వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ నిలుస్తున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గిరిజనులు, పేదలకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ మరోసారి తన సానుభూతిని చాటుకున్నారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో చర్చించి, అవసరమైన చికిత్స అందించాలంటూ ఆదేశించారు. వెంటనే ప్రభుత్వం నుండి రూ. 5,50,000 విలువైన మూడు ఎల్‌ఓసిలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు పత్రాలను అందజేశారు.

**ఎల్‌ఓసి లబ్ధిదారులు**

- పోరెడ్డి భాగ్యలక్ష్మి – అనుపురం గ్రామం, వేములవాడ అర్బన్ మండలం – రూ. 2,50,000
- దుగ్గిల రాజు – చింతకుంట గ్రామం, కథలాపూర్ మండలం, జగిత్యాల జిల్లా – రూ. 2,00,000
- వంగ బలరెడ్డి – కొత్తపల్లి గ్రామం, రాజన్న సిరిసిల్ల జిల్లా – రూ. 1,00,000

వెంటనే స్పందించి, అత్యవసర చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుకాదు మీ బంగారు భవిష్యత్తుకు అక్షయపాత్ర: ఎమ్మెల్యే శ్రీ గణేష్

**- కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీటం వేసింది**

**- తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్లల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే టార్గెట్.**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో మహిళలను రాబోయే ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ."ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025". మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగుతుంది. దీనిని పైలట్ ప్రాజెక్టు కింద వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలను ఎన్నిక చేసిన విషయం విదితమే! మహిళా సాధికారత పట్టం కడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా "ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025"రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే లు దూకుడు పెంచారు. అలిగే గ్రామాల్లో సెర్ప్, అర్బన్ లో మెప్మాగా రెండుగా చీలిపోయిన మహిళా సంఘాలు. కానీ అధికారులు మాత్రం ఒకే గొడుగు కింద రెండు పని చేయాలని తెలిపారు. మహిళా సాధికారత మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంది. కోటి మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా మార్చే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ పని చేస్తుంది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో మెప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. వారికి ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంలో భాగంగా కంటోన్మెంట్ మహిళలను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా బ్యాంకు అధికారులు ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను, వినియోగించుకునే విధానాన్ని మహిళా సంఘాల సభ్యులకు క్లుప్తంగ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే విజయం సాధించవచ్చని, సలహాలు, సూచనలు అందించడానికి అధికారులతో పాటు తను కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. తను కూడా వ్యాపారంలో విజయం సాధించానని వ్యాపారానికి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, తాను స్వయంగా కూడా సలహాలు సూచనలు అందిస్తానని ఎమ్మెల్యే మహిళలకు తెలియజేశారు. ముఖ్యంగా వ్యాపారం చెసే ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే "సివిల్ కోర్"లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ బ్యాంకు లావాదేవీల్లో ఆలస్యం అవుతే భవిష్యత్తులో ఏ బ్యాంకు "లోన్స్"ఇవ్వడానికి ముందుకు రారు. అందుకనే ఆలోచనలు ఎప్పుడూ పెద్ద స్థాయిలో ఉండాలని, దానికి తగ్గటు పట్టుదల కృషి ఉంటే తప్పక విజయం సాధించవచ్చు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకునే వారికి ఎమ్మెల్యే అన్ని విధాల సహకారం అందిస్తాను అని హామి ఇచ్చారు. మహిళలు బాగుంటేనే ఇల్లు బాగుంటుంది, ఆ కుటుంబం బాగుంటేనే సమాజం బాగుటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల అభివృద్ధికి, సాధికారితకు పెద్ద పీఠంవేస్తుందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ మరో సారి గుర్తు చేశారు. గతంలోని ఇక్కడి నాయకులకు, కంటోన్మెంట్ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి సమన్వయం లేక నిధులు తీసుకురాకపోవడంలో విఫలం అయ్యారు. అందుకనే నియోజకవర్గం అభివృద్ధి వెనకబడిపోయిందని కాని ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని తాను నిరంతరం సిఎం తో పాటు, ఇతర మంత్రులతో సమన్వయం చేసుకుంటూ కంటోన్మెంట్ కు నిధులు తెస్తున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పట్టణ మిషన్ కో-ఆర్టినేటర్ ప్రకాశ్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్టినేటర్ నర్సింహులు, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునంద, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

**- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన పట్టించురా.?**

**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- ప్రజా పాలనలో ఇచ్చిన ఫిర్యాదుల పై అధికారులు చర్యలు తీసుకోరా.?**

**- ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల పేరుతో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతారా.?**

**- మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణ లను ప్రోత్సహిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోరా.?**


ప్రజాప్రశ్న

రామంతపూర్ డివిజన్ లో

జోరుగా అక్రమ కట్టడాలు


ప్రజాప్రశ్న

ఉప్పల్ సర్కిల్ పరిధిలో

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి.?


ప్రజాప్రశ్న

రామంతపూర్ డివిజన్ లో

జోరుగా అక్రమ కట్టడాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశాక ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తే వెంటనే సమస్యల పై అధికారులు చర్యలు చేపడతారని ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యలను అధికారులకు తెలపాలని ప్రజలకు సూచించిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు అధికారులు ఫిర్యాదుల పై చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారు. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాల పై ప్రజావాణిలో ఎన్నో ఫిర్యాదులు వచ్చిన ఫిర్యాదులకు సమాధానం చెప్పలేక అధికారులు ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారని మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఆ శాఖలో ఉన్న అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల్లో ఏమాత్రం మార్పు రావడంలేదని గ్రేటర్ హైదరాబాదులో తక్కువ స్థలంలో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోకలా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా.? టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని కాసులు కనబడితే టౌన్ ప్లానింగ్ అధికారులకు డిప్యూటీ కమిషనర్లకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. నూతనంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కర్ణన్ అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారుల పై శాఖపరమైన చర్యలుతీసుకోరా.?

### టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లోనే..

ఉప్పల్ సర్కిల్లో రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉప్పల్ సర్కిల్లో హబ్సిగూడ, రామంతాపూర్, ఉప్పల్ భగయత్, చిల్కానగర్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా పెంట్ హౌస్ నిర్మాణాలు కమర్షియల్ భవన నిర్మాణాలు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు లిఖితపూర్వకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన, దినపత్రికల్లో అక్రమ నిర్మాణాల పై కథనాలు వచ్చిన చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టిఏ ద్వారా నిర్మాణం చేపడుతున్న నిర్మాణాల పై సమాధానం అడిగిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ సమాధానం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, ఉప్పల్ సర్కిల్లో చైన్ మాన్లు డివిజన్లో జరుగుతున్న నిర్మాణాల పై అధికారులకు తెలిపిన అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్మాణం




చేపడుతున్న వారితో తమకు కావలసింది సర్దుబాటు చేసుకుని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్మాణదారులకు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి తమ జేబుల్లో అక్రమ సంపాదన వేసుకుంటున్నారని, ఏసీబీ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు అడిగిన, లంచాలు ఇచ్చిన చట్టరీత్యా నేరమని ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని పదేపదే తెలిపిన టౌన్ ప్లానింగ్ అధికారులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన ఏసీబీ అధికారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడిన టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మాత్రం ప్రవర్తన మారడం లేదని, అక్రమ నిర్మాణ లకు వత్తాసు పలికే అధికారుల పై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి పై చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### రామంతపూర్ డివిజన్ పరిధిలో జోరుగా నిర్మాణాలు

రామంతపూర్ డివిజన్ రామ్ శంకర్ నగర్ లో కమర్షియ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ అధికారులు ప్రజలతో సమన్వయం పాటించి ప్రజా సమస్యలను తీర్చాలని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్య మంత్రి తెలిపిన అధికారులు మాత్రం నామమాత్రంగా ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టి ఇచ్చిన ఫిర్యాదులను పక్కన పెడుతున్నారని ఫిర్యాదుల పై ఎక్కడా కూడా స్పందించడం లేదని ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకుల కనుసైగల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు వారి మాటలు వింటున్నారని, అక్రమ నిర్మాణాలు చేపట్టే సమయంలో జరగరాని సంఘటన జరిగితే దానికి బాధ్యులు టౌన్ ప్లానింగ్ అధికారుల లేక రాజకీయ నాయకుల అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఆన్లైన్ ఫిర్యాదులపై స్పందించని అధికారులు

ఆన్లైన్ ఫిర్యాదులు కేవలం ప్రచారానికి ఉపయోగపడుతున్నాయని, ట్విట్టర్ ఎక్స్ ద్వారా ఫిర్యాదులు చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అక్రమ నిర్మాణాను ప్రోత్సహిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్, చైన్ మాన్ ల పై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శాఖా పరమైన విచారణ చేపట్టి ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారుల పై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతారా.? లేక అక్రమ నిర్మాణాల పై చర్యలు చేపడతారా.? ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధమైన చర్యలు చేపడతారో చూడాలి.

## కన్నప్పలో ప్రభాస్ రుద్రుడిగా
# ఎంత సేపు కనిపించనున్నారో తెలుసా?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం తను ప్రధాన పాత్రలో రూపొందుతున్న సినిమాల షూటింగ్ పూర్తి చేస్తూనే మరోవైపు గెస్ట్ రోల్‌లో కూడా కనిపించి అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కన్నప్ప చిత్రంలో టాలీవుడ్, బాలీవుడ్, మలయాళం, తమిళ ఇండస్ట్రీలకు చెందిన అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రాచీన భారతీయ కన్నప్ప కథాంశం ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు మంచు విష్ణు. 'కన్నప్ప' మూవీ మొత్తం రన్ టైం 3 గంటల 10 నిమిషాలు ఉంటుందని చెప్పిన విష్ణు.. 'ప్రభాస్‌ను మొదట గెస్ట్ రోల్ కోసం తీసుకున్నాం అని అన్నారు. ఆ తర్వాత 30 నిమిషాలు పెంచాం. 'కన్నప్ప'లో చివరి 50 నిమిషాలు ఆయన కనిపించి అలరిస్తారు. ఇక మోహన్ బాబు, ప్రభాస్ మధ్య సీన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. మోహన్ లాల్ రోల్ 15 నిమిషాలు, శివుడిగా అక్షయ్ కుమార్ 10 నిమిషాలు స్క్రీన్‌పై సందడి చేయనున్నారు. ఇప్పటివరకూ నా కెరీర్‌లో ఇంత భారీ సినిమా చేయలేదు అని విష్ణు స్పష్టం చేశారు. మోహన్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ మరియు టెక్నికల్ స్టాండర్డ్స్ ని అమలు చేస్తున్నారు. సినిమాలో రుద్ర అవతారంలో ప్రభాస్ కనిపించి సందడి చేయనున్నాడు. ఇక ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, లుక్స్ ఆకట్టుకోగా.. మరో కొత్త పాటను ఈ నెల 28న రిలీజ్ చేయనున్నట్లు మూవీ టీం వెల్లడించింది. శ్రీకాళ హస్తి అనే పాటను మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఆలపించగా, స్టీఫెన్ దేవస్సీ మ్యూజిక్ అందించారు. చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ తెలుగు ఇండస్ట్రీలో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.


కొన్నేళ్లుగా ఒక్క మంచి హిట్ కూడా అందుకోలేకపోయిన విష్ణు ఈ మూవీతో అయిన సక్సెస్ సాధిస్తాడా చూడాలి.

## అందమైన ఆ కళ్లకు
# అంతా అభిమానులైపోతున్నారే!



అందం గురించి మాట్లాడుకోవాలంటే ఎవరైనా సరే ముందుగా కళ్లను గురించే ప్రస్తావిస్తారు. అందానికి నిర్వచనం కళ్లతోనే మొదలవుతుంది. విశాలమైన కళ్లను విప్పార్చే యువతులకు గల ఆకర్షణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. కోల కళ్లతో .. వాలు చూపులతో వెండితెరపై విన్యాసాలు చేసిన భామలు ఎంతోమంది ఉన్నారు. కేవలం కళ్లే ప్రధానమైన ఆకర్షణగా చేసుకుని హీరోయిన్స్ గా వెలిగిన బ్యూటీలు ఉన్నారు. అంతటి ఆకర్షణీయమైన కళ్లు మళ్లీ ఇప్పుడు ఇంతకాలానికి తారసపడ్డాయని కుర్రాళ్లు చెప్పుకుంటున్నారు. అంతగా చురుకైన కళ్లతో .. పదునైన చూపులతో కుర్రాళ్ల మనసులను దోచుకుంటున్న ఆ సుందరి పేరే 'స్మేహా మణిమేఘలై'. ఆ కోర కళ్లు చేసే విశేషాలు చూడాలంటే, 'ఆఫీస్' వెబ్ సిరీస్ చూడవలసిందే. జియో హాట్ స్టార్ లో 56 ఎపిసోడ్స్ తో ఈ సిరీస్ తెలుగులోనూ అందుబాటులో ఉంది. " స్మేహా మణిమేఘలై ఈ సిరీస్ లో 'ఇందు' పాత్రలో కనిపిస్తుంది. తరచూ 'పారి' పట్ల చిటపటలాడే ఇందూ పాత్రలో ఆమె నటన అందరినీ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా స్మేహా కళ్లు .. అవి చెప్పే కబుర్లకు చాలామంది కుర్రాళ్లు అభిమానులైపోయారు. ఆమెకి వరుస అవకాశాలు తెచ్చిపెడుతున్నవి కూడా ఆమె కళ్లేనని చెప్పాలి. ఈ సిరీస్ కి ఆమెనే ప్రధానమైన ఆకర్షణ అని ఒప్పుకోవాలి. స్మేహా 2001లో చెన్నైలో జన్మించింది. గ్రాడ్యుయేషన్ ను పూర్తి చేసిన ఈ బ్యూటీ, ఆ తరువాత మోడలింగ్ వైపు వెళ్లింది. 'కానా కానుమ్ కాలంగళ్' అనే సిరీస్ తో పాటు, 'ఆఫీస్' సిరీస్ ఆమెకి మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. కాస్త ఒళ్లు చేస్తే హీరోయిన్ గా స్మేహా రాణించే అవకాశం ఉందని అభిమానులు అంటున్నారు. చూద్దాం చురుకైన కళ్లతో ఈ సుందరి ఎంతవరకూ చుట్టబెడుతుందో.

## ప్రమోషన్ స్పీడ్ పెంచిన హరిహర వీరమల్లు టీం..




పవన్ కళ్యాణ్ సినిమాల కోసం ఆయన ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకి జూన్ 12వ తేదీన 'హరి హర వీరమల్లు థియేటర్లలోకి వస్తుంది. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, హిందీ, మలయాళ భాషలలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఈ చిత్రంకి సంబంధించిన పలు పోస్టర్స్, వీడియోస్ విడుదల చేయగా వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. చిత్రం నుండి రిలీజ్ అయిన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', పవర్ ఫుల్ 'అసుర హననం' సాంగ్స్ ఎంత ట్రెండ్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ఇప్పుడు హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్‌కి టైం ఫిక్స్ చేశారు.మే 28న ఉదయం 10:20 గంటలకు 'తార తార' పాట రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'ది సిజ్లింగ్ సింగిల్.. హరిహర వీరమల్లు నుంచి ఈ ఏడాది అత్యంత హాటెస్ట్ ట్రాక్ వినడానికి రెడీగా ఉండండి అంటూ సోషల్ మీడియా ద్వారా చెప్పుకొచ్చారు. ఇక 'హరి హర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించారు. బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్, 'డాకు మహారాజ్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాబి డియోల్ సైతం ఇందులో కీలక పాత్రలో కనిపించి మెప్పించనున్నారు. ఔరంగజేబు పాత్రలో ఆయన కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఇక హరిహర వీరమల్లు పవన్ కళ్యాణ్ తొలి పాన్ ఇండియా చిత్రం కాగా, అందులోనూ దొరలను దోచి పేదలకు న్యాయం చేసే రాబిన్ హుడ్ తరహా క్యారెక్టర్ చేస్తూ ఉండడంతో సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు ఉన్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రానికి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సౌత్, నార్తలలో ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ముంబైలో చేసే ఈవెంట్‌కి పవన్ కళ్యాణ్, సల్మాన్ ఖాన్ తప్పకుండా హాజరు అవుతారని తెలుస్తుంది.



## 16 ఏళ్ల తర్వాత తండ్రి కోసం
# లైవ్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చిన శృతి

కమల్ గారాల పట్టి శృతి హాసన్ మల్టీ టాలెంటెడ్ అనే విషయం మనందరికి తెలిసిందే. ఆమె నటిగానే కాదు గాయనిగా కూడా అలరిస్తూ ఉంటుంది. సినిమాలలో నటిస్తూ సమయం దొరికినప్పుడల్లా శృతి హాసన్ పాటలు పాడుతూ ఉంటుంది.కొన్నిసార్లు స్వయంగా మ్యూజిక్ కంపోజ్ కూడా చేస్తుంది. అయితే శృతి హాసన్ తన తండ్రి నటించిన 'థగ్ లైఫ్' మూవీ కోసం 'విన్వేలి నాయకన్' అంటూ సాగే పాటను స్టేజ్‌పై పాడి అదరగొట్టింది. ఆడియో లాంచ్ ఈవెంట్‌లో శృతి హాసన్ లైవ్ పర్ఫార్మెన్స్ చూసి ఫ్యాన్స్ మురిసిపోయారు. తన తండ్రి ముందు శృతి హాసన్ అదిరిపోయే పర్‌ఫార్మెన్స్ ఇవ్వడంతో ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది. శృతి హాసన్ తన పాటతో అందరు ఉర్రూతలూగించేలా చేసింది. శృతి పాట పాడిన వీడియోని చిత్ర బృందం రిలీజ్ చేయగా, ఇప్పుడు ఈ వీడియో తెగ హల్‌చల్ చేస్తుంది. 2009లో కమల్ హాసన్ నటించిన 'ఈనాడు' సినిమాకి శృతి హాసన్ సంగీతం సమకూర్చిన విషయం తెలిసిందే. ఇందులో రీమిక్స్ తో కలిపి ఐదు పాటలకు ట్యూన్స్ కంపోజ్ చేయగా, అందులో మూడు పాటలను తనే స్వయంగా పాడింది. దాదాపు 16 ఏళ్ల తర్వాత మళ్ళీ తన తండ్రి కోసం గళం విప్పిన ఈ ముద్దుగుమ్మ 'విన్వేలి నాయకన్' అంటూ తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ తో అదరగొట్టేసింది. ఇక థగ్ లైఫ్ విషయానికి వస్తే.. లెజండరీ దర్శకుడు మణిరత్నం ఈ మూవీని తెరకెక్కించగా ఈ చిత్రంలో కమల్ హాసన్ తో పాటు శింబు, త్రిష, కృష్ణన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ అంచనాలే పెంచింది. విక్రమ్ రేంజ్‌లో ఈ మూవీ కూడా భారీ హిట్ అవుతుందనే కాన్ఫిడెంట్‌తో కమల్ కూడా ఉన్నారు.

# 15 మంది ఏఐ క్యారెక్టర్లతో సినిమా



ఏఐ సాంకేతికతతో నటీనటులు, క్యారెక్టర్ ఆర్టిస్టులు లేకుండానే సినిమా చిత్రీకరణ పూర్తి చేసి విడుదల చేయడం జరిగింది. హీరో హీరోయిన్లే కాకుండా ఇతర ఆర్టిస్టులు, మొత్తం 15 మంది ఏఐ క్యారెక్టర్లతో ఒక పూర్తి సినిమా ఇటీవల విడుదలైంది."లవ్ యూ" పేరుతో కన్నడ భాషలో విడుదలైన ఈ సినిమా ప్రపంచంలోనే తొలి ఏఐ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఏఐ సాంకేతికతతో అద్భుతం సృష్టించవచ్చని నిరూపించారు. ఈ సినిమా కోసం లేని నటులను సృష్టించడమే కాకుండా, ఒక అద్భుత మాయాలోకాన్ని ప్రేక్షకుల ముందు ఉంచింది ఏఐ. ఈ చిత్రంలో కనిపించే ఊళ్లు, కార్లు, రైళ్లు, చెట్లు చేమలు అన్నీ కల్పితమే. ఇది అంతా కృత్రిమ మేథస్సు చేసిన ఇంద్రజాలమే. సినిమాలో ఒక్క షాట్ కూడా కెమెరాతో చిత్రీకరించలేదు. తెర ముందు ఇలా మాయా ప్రపంచాన్ని సృష్టించడమే కాకుండా, తెర వెనుక ఈ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని, పాటలకు బాణీలను అందించింది కూడా కృత్రిమ మేథనే. అయితే సినిమా చూసి హీరో హీరోయిన్లపై అభిమానం పెంచుకునే ప్రేక్షకులకు, ఏఐ నటీనటులను చూడటం అంత ఉత్సాహాన్ని కలిగించకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మే 31న ఓటీటీలోకి కోలీవుడ్ స్టార్ హీరో సినిమా..



ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలతో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రేక్షకులను అలరిస్తూ ఉంటాడు. మూస ధోరణిలో కాకుండా ప్రయోగాలకు ప్రాధాన్యమిచ్చే సూర్య.. రెట్రో సినిమాతో అభిమానులను పలకరించాడు. చాలా రోజుల తర్వాత పూజా హెగ్డే ఈ సినిమాతో మళ్లీ వెండి తెరపై కనిపించింది. కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కించిన ఈ మూవీని మే 1న తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రిలీజ్ చేసింది. అయితే ఆడియన్స్‌ను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. సూర్య, పూజల యాక్టింగ్ బాగున్నా.. కథ, కథనాలు నిరాశ పర్చాయి. అయితే తమిళ్ తో మాత్రం రెట్రో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రూ.70 కోట్లలోపు బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఏకంగా రూ.200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే థియేటర్లలో అంతంతమాత్రమే నడిచిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పుడు ఓటీటీలోకి వస్తున్నది. రెట్రో డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్?ఫ్లిక్స్.. ఈ నెల 31న స్ట్రీమింగ్ చేయనుంది. 1990ల బ్యాక్?డ్రాప్‌లో రొమాంటిక్ యాక్షన్‌గా తెరకెక్కిన రెట్రోను.. 2డీ ఎంటర్‌టైన్?మెంట్స్, స్టోన్?బీచ్ ఫిల్మ్స్ బ్యానర్లపై సూర్య, జ్యోతిక, కార్తికేయన్ సంతానం, రాజశేఖర్ పాండియన్ కలిసి సంయుక్తంగా నిర్మించారు. పూజా హెగ్డే మేకప్ లేకుండా డీగ్లామరస్ లుక్?లో కనిపించిన ఈ సినిమాలో జోజు జార్జ్, ప్రకాష్ రాజ్, నాజర్, జయరాం, సుజిత్ శంకర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణణ్ సంగీతం అందించారు.

## అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్ గ్లింప్స్..




టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారిసినిమాకు సీక్వెల్ గా జీ2) కాగా, మరొకటి డెకాయిట్ ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు. మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్నాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అక్షయ సన్మానించిన. మంత్రి శ్రీధర్ బాబు.



మంథని ( ప్రశ్న న్యూస్) ఈ సెట్ – 2025 ఫలితాలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన కుర్మ అక్షయ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష అక్షయను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు.ఉన్నత విద్యా మండలి ప్రకటించిన ఈసెట్ ఫలితాల్లో మైనింగ్ విభాగంలో రాష్ట స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన కుర్మ అక్షయను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష మరియు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్,డీసీపీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని కష్టపడి చదవాలని సూచించారు. ఉన్నత విద్య చదివేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కురుమ అనిల్ కుమార్ లావణ్యలు ఒక సాధారణ మేస్త్రి కుటుంబానికి చెందినవారు.తమ బిడ్డను ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించేటట్లు చేయడం గ్రామానికి, మండలానికి, జిల్లాకి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య పటేల్, బర్ల శ్రీనివాస్,పి.ఆర్. ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవర్మెంట్ ప్రతినిధులు పోనంపల్లి రవి, కాటపల్లి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,బాంక్ మల్లేష్ లు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో అక్షయ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామానికి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రతినిధులు ఆకాంక్షించారు.

## సౌర విద్యుత్ ను ప్రోత్సహించే

# బృహత్తర పథకం పిఎం కుసుమ్...

**-ఐదు సహకార సంఘాల్లో ప్రతిష్టాత్మకంగా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒప్పందం**

**-ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





మంథని ( ప్రశ్న న్యూస్) సౌర విద్యుత్ ను ప్రోత్సహించే బృహత్తర పథకమే పిఎం కుసుమ్ అని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం కుసుమ్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్ట్ ఎంవోయి కుదుర్చుకున్న సందర్భంగా మంథని సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఐటి, పరిశ్రమలు, శాసన సభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నాప్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కెడిసిసీ బ్యాంక్ జిల్లా సిఈఓ సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పీడిసి సెల్ ఇన్చార్జ్ సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పాదన చేయడంతో పాటు రైతులు తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, అప్పన్నపేట, కాల్వశ్రీరాంపూర్, నందిమేడారం సహకార సంఘాల ద్వారా రూ.3కోట్లతో వ్యయంతో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు, కెడిసిసి బ్యాంక్ రుణం మంజూరుకు ముందుకు రావడం గర్వనీయమని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు, సహకార సంఘాల ద్వారా విద్యుత్ ఉత్పాదన చేసి ఆదాయ వనరులను పెంపొందించడానికి ఈ సోలార్ ప్రాజెక్ట్ ఎంతగానో ఉపయోగతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు ద్వారా 7300కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయని, ఇది మామూలు విషయం కాదని అన్నారు. కరీంనగర్ జిల్లా బ్యాంకు వరుసగా 8 సార్లు బెస్ట్ ఫర్మాన్స్ అవార్డులు రావడం కొండూరి రవీందర్ రావు, జిల్లా బ్యాంక్ సీఈఓ సత్యనారాయణరావులకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. నాప్ స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పాదన చేయడం ద్వారా సంవత్సరానికి రూ.50లక్షల ఆదాయం సమ కూరుతుందని అన్నారు. సహకార సంఘాలు వరి ధాన్యం కేంద్రాలను నిర్వహించకముందు సంఘాల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆనాడు పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేసి కేంద్రాల బాధ్యతను సంఘాలకు అప్పగించడంతో పాటు గ్రామగ్రామన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో సంఘాలు చాలా మెరుగుపడ్డాయని అన్నారు. ఈసారి 55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు నిధులు మంజూరు చేయడానికి ముందుకు వచ్చిందని, ఇందుకు కావాల్సిన స్థల సేకరణ జరిపి సంఘాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రూ.3కోట్లతో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్టును మంథని సహకార సంఘానికి కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్, సిఈఓ సత్యనారాయణలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ ప్రాజెక్టులను సంఘాలకు కేటాయించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500బోనస్ మ్యానిపెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం చరిత్రలోనే ఈ రబీ సీజన్లో 4లక్షల క్వింటాళ్ల ధాన్యం సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని ప్రకటించారు. ముందుగా సింగిల్వి విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబు, కొండూరి రవీందర్ రావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, కెడిసిసిబి సిఈఓ సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి శ్రీమాలకు పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి , కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయకుమార్, ఆర్డీఓ సురేష్, తహశీల్దార్ కుమారస్వామి,టిజిఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, పేరవేన లింగయ్య, మూల సరోజన, కొమ్మిడి స్వరూప్, గుండా పాపారావు, పెంటరి రాజు, వొడ్నాల శ్రీనివాస్,శ్రీపతి బానయ్య, వికే.రవి, కెడిసిసి బ్యాంక్ డీజీఎం బ్రహ్మానందం, ఎజిఎం లొకె రాజశేఖర్, మేనేజర్ ఉదయశ్రీ, డిఈ దిలీప్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పలువురు నాయకులు, కెడిసిసి బ్యాంక్, సంఘ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**- ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త,లయన్ బుద్ద భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను సోమవారం ఉదయం సుష్మా హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అత్యంత నిష్ణాతులైన మల్టి సూపర్ స్పెషాలిటీ వైద్యులను ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి ప్రామాణికమైన వైద్యం అందించే విధంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగులకు అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించి మరింత మెరుగైన చికిత్స కోసం రీ ఎక్స్పర్ట్ ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి సంపూర్ణ ఆరోగ్యం కోసం తమ సంస్థ సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, తోపాటు రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ ఈ-క్లినిక్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద్ బాబు, విశ్వశాంతిరెడ్డి, హర్ష, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భూసారం పెంచాలంటే

# కొయ్యకాల్లను కాల్చొద్దు

**- అంతర పంటలతో రైతులకు అదనపు లాభాలు**

**- బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి : ప్రణీత**

**- వానాకాలం పంటల సాగుపై రైతులకు సూచనలు**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) నైరుతీ రుతుపవనాలు త్వరలో దక్షిణ భారతదేశాన్ని తాకనున్న నేపథ్యంలో వానాకాలం పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ సందర్భంలో పంటల సాగు విషయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలంలో ప్రత్తి పంట సాగు చేస్తున్న రైతులు తొలకరి వర్షాలకు తడబడకుండా కనీసం 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు విత్తాలన్నారు.తేమ సరిపోకపోవడంతో మొలకల పెరుగుదల సరిగా ఉండదని తెలిపారు.ప్రత్తి పంటలో కందులు వంటి అంతర పంటలు సాగు చేస్తే అదనంగా లాభాలు పొందవచ్చని సూచించారు. అలాగే బోదెల పద్ధతిలో ప్రత్తిని నాటడం వల్ల మురుగు నీరు సులభంగా బయటకు వెళ్లిపోతుందన్నారు. ఇక వరి పంట పండించిన తరువాత కొయ్యకాల్లను కాల్చవద్దని, అలా చేస్తే భూమిలో ఉన్న సేంద్రియ కర్బనం నాశనమవుతుందని హెచ్చరించారు. వాటిని రోటవేటర్ సాయంతో భూమిలో కలిపితే భూసారం మెరుగవుతుందని తెలిపారు.

**- విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలులి**

- **లూజుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలు కొనరాదు.**
- **విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రశీదు తీసుకోవాలి.**
- **విత్తన ప్యాకెట్, బిల్లు పంట కాలం పూర్తయ్యేంతవరకు భద్రంగా ఉంచాలి.**
- **లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద నుంచే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి.**
- **%ఘ/దీు-×××/దీ+-×××% విత్తనాలు నిషేధితమైనవని, వాటిని వాడరాదని స్పష్టంగా తెలిపారు.**

రైతులు ఈ సూచనలు పాటిస్తే పంట దిగుబడులు మెరుగుపడి, నష్టాలు నివారించవచ్చని బోయినిపల్లి ఎం.ఏ.ఓ. ప్రణీత తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**ప్రజావాణి లో అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణి కు వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని చెప్పారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. భూ సమస్యలకు సంబంధించి -19, పింఛన్లకు సంబంధించిన -03 , డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి -01ఇతర సమస్యలు -29 మొత్తం -52 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఐకేపీ సిబ్బంది కృషి అభినందనీయం

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య**

**- ఐకేపీ సిబ్బందికి ఘన సన్మానం...! కృతజ్ఞతలు...!!**



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సోమవారంతో సంపూర్ణంగా ముగిసింది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య హర్షం వ్యక్తం చేసి, ఐకేపీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రైతులు శ్రమించి పండించిన వారిధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, విజయవంతం కావడంలో, రైతులకు అందించిన సహకారంలో ఐకేపీ సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ,రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ యువజన నాయకులు బత్తిని శేఖర్, కార్యకర్త పొత్తూరి వెంకట్ ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు అతి క్రమించరాదు

**- మమ్మద్ అన్వర్ హుస్సేన్**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట మండల్ నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన మమ్మద్ అన్వర్ హుస్సేన్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అంబర్ పేట మీ సేవ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు పాల్పడ్డ చర్యలు తప్పవని, మీ సేవ కు పనుల పై వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మార్వో మీసేవ ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట మీ సేవ అద్యక్షురాలు తుమ్మల జయంతి , వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజర్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అక్తర్ పాషా, మీ సేవ సభ్యులు ఎమ్మార్వో ను కలిసిన వారిలో ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ డ్రామా బహిరంగం...!

# కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు..!!

**- కాళేశ్వరం అంశం మళ్లించేందుకే కవిత లేఖ డ్రామా**

**- కేసీఆర్ డైరెక్షన్ లోనే ఫ్యామిలీ షో నడుస్తోంది**

**- సీఎం రేవంత్‌ను విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదు**

**- డిసిసి ఉపాధ్యక్షులు : సంగ స్వామి యాదవ్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లే రోజు దగ్గరపడుతుండడంతో, అసలు విషయాన్ని దాచేందుకు,ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ స్క్రిప్ట్ ప్రకారం ఫ్యామిలీ డ్రామా నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ సోమవారం ఆరోపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు,ఎమ్మెల్సీ కవిత లేఖను ఒక "కట్టు కథ"గా అభివర్ణించారు. కవిత లేఖ కేవలం ప్రజా దృష్టిని కాళేశ్వరం అవినీతి నుండి మళ్లించేందుకు మాత్రమే బయటపెట్టారని, ఇది పూర్తిగా కేసీఆర్ డైరెక్షన్‌లో జరుగుతున్న స్క్రిప్ట్ అని తెలిపారు. ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ నేతలు స్పందించవద్దని కేసీఆర్ స్వయంగా పార్టీ శ్రేణులకు సూచించడమే ఇందుకు నిదర్శనమన్నారు. వాస్తవానికి కేసీఆర్ కుటుంబంలో ఎలాంటి అంతర్గత ఘర్షణలూ లేవని, ఇవన్నీ స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మచ్చిక చేయడం, కేసీఆర్ కుటుంబంపై వస్తున్న ఆరోపణల నుండి తప్పించుకోవడం కోసమే సాగుతున్న నాటకాలు అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజల్లో కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతోందని తెలిపారు. దీన్ని చూసి ఓర్చుకోలేని కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తుండటాన్ని సంగ స్వామి యాదవ్ తీవ్రంగా ఖండించారు.సీఎం రేవంత్ రాజీనామా చేయాలన్న కేటీఆర్ డిమాండ్ హాస్యాస్పదమని, అసలు లక్షల కోట్ల రూపాయలు మింగిన కేసీఆర్ కుటుంబమే రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలతో గెలిచే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై కాంగ్రెస్ పార్టీపై అర్థంలేని విమర్శలు చేస్తే తగిన ప్రతిస్పందన అందిస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ పార్టీ ప్రజల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సంగ స్వామి స్పష్టం చేశారు.

# టీపీసీసీ కార్యవర్గ కూర్పులో
# సామాజిక న్యాయం జరిగేనా.?

## - కులగణన తర్వాత కత్తి మీద సామే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్న.

### - టీపీసీసీ కమిటీల స్వరూపం ఇలా..

తెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారూతూ ఉంటుంది. అయితే ఇప్పుడు ప్రధాన కమిటీలు వాటి స్వరూపం ఎలా ఉందో చూద్దాం.

1. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు – ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు.
2. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు – పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది.
3. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు – టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.
4. పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు – పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది.
5. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు – పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉంది.
6. పార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు – వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉంది
7. పార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ – ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది.
8. డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ – ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.
9. ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.
10. రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) – ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది.

ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటివి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

### - కుల గణన తర్వాత పీసీసీ కార్యవర్గ కూర్పు కత్తి మీద సామే

పార్టీ లేదా అధికార పదవులు కుల గణనకు ముందు ఒక లెక్క, కులగణన తర్వాత ఒక లెక్క. ఇప్పుడు ఏ మాత్రం తమ జనాభాకు అనుగుణంగా పదవులు ఇవ్వకపోతే అటు ప్రత్యర్థి పార్టీలు, కుల సంఘాలు, ప్రజల నుండి వ్యతిరేకత తప్పదు. ఇంకా చెప్పాలంటే స్వంత పార్టీ నుంచే ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పుడు దీనిపై అటు ఏఐసీసీ, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ కూర్పుపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి. రేవంత్ సర్కార్ కుల గణనలో ముస్లింలతో సహా బీసీలు 56.32% (బి.సి.లు 46.25%, ముస్లిం బి.సి.లు 10.08%) ఉన్నారు. ఎస్సీలు17.43%, ఎస్టీలు 10.45%, ముస్లింలలో ఓసీలు 2.48 శాతం కలుపుకుని మొత్తం ఓసీలు 15.79% ఉన్నట్లు లెక్క తేలింది. ఇప్పుడు ఇదే లెక్కన పీసీసీ కమిటీల్లో సామాజిక సమీకరణాలు ఉండాల్సి ఉంది. ఏ మాత్రం తేడా వచ్చినా పార్టీ లోని ఆయా సామాజిక వర్గాల ఆశావాహుల నుండి తీవ్ర వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇదే అంశాన్ని ఎత్తి ప్రజల ముందు, ఆయా సామాజిక వర్గాల ముందు కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెట్టే అవకాశం ఉంది.

సామాజిక సమీకరణాలను బట్టి రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న బీసీ నేతలకు రాజకీయ అధికారాన్ని పార్టీ లో కట్టబెట్టాల్సి ఉంటుంది. ఇది కేవలం పార్టీ పదవుల్లోనే కాకుండా అధికార పదవులకు ఇక నుంచి వర్తింపజేసేలా కాంగ్రెస్ తో పాటు అన్ని పార్టీల్లోను ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. కుల గణన విషయంలో ముందున్నట్లే, పార్టీలో అంతర్గత కమిటీల్లో సామాజిక న్యాయం చేసే విషయంలో కూడా ముందుంటుందా లేదా విమర్శలకు తావిస్తుందా అన్నది తేలాలంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.

# కేటీఆర్‌కు నోటీసులపై
# తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత

## - సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో భాగమేనని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఆమె తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న రాజకీయ క్రీడలో భాగంగానే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు వచ్చాయని అర్థమవుతోందని అన్నారు. తమ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని వరుసగా నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఆమె తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, "ప్రభుత్వ వైఫల్యాల నుంచి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసులు ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు జారీ అయినట్లు స్పష్టమవుతోంది" అని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించాలని ప్రయత్నించినా, వాటన్నింటినీ తట్టుకుని నిలబడే చరిత్ర కేసీఆర్ సైనికులకు ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# పాక్‌కు ముందే సమాచారం ఇచ్చారనే ఆరోపణలపై స్పందన

## - కాంగ్రెస్ ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించడమేనని జైశంకర్ వ్యాఖ్య




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉగ్రవాద స్థావరాలపై భారత్ జరిపిన దాడుల గురించి పాకిస్థాన్‌కు ముందుగా తెలియజేయలేదని, ఆపరేషన్ విజయవంతంగా ముగిసిన తర్వాతే వారికి సమాచారం అందించామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు విదేశాంగ శాఖకు చెందిన పార్లమెంటరీ సలహా కమిటీ సమావేశంలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. దాడులు పూర్తయిన తర్వాత, పీఐబీ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేశాకే పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు ఈ విషయం తెలియజేశామని ఆయన సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "ఉగ్రవాద స్థావరాలపై దాడులు ముగిసిన అనంతరం పాకిస్థాన్ డీజీఎంవోకు సమాచారం అందించడం జరిగింది. అప్పటికే పీఐబీ నుంచి తొలి ప్రకటన కూడా జారీ అయింది" అని తెలిపారు. విదేశీ పర్యటనలకు వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందాలు దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాల విషయంలో అందరూ ఏకతాటిపై నిలవాలని ఆయన కోరారు. ఉగ్రవాద స్థావరాలపై దాడులకు ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని జైశంకర్ వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనం పేర్కొంది. దాడుల విషయం ఇస్లామాబాద్‌కు ముందుగానే చెప్పాల్సిన అవసరం ఏముందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చుతూ, ప్రభుత్వం సరైన సమయంలోనే పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమ పాఠశాలలపై
# ఎంఈఓ రామారావు సీరియస్

## - అనుమతులు లేకుంటే సీజ్ చేస్తాం






**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గల్లీకో పాఠశాల పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని ప్రజా ప్రశ్న దినపత్రికల్లో ప్రచురించిన కథనానికి వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాప్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ముద్ర హై స్కూల్ పై ఉప్పల్ ఎంఈఓ రామారావు స్పందించి నోటీసులు జారీ చేశారు. ముద్ర పేరుతో ఎలాంటి పాఠశాలను వెంకటరెడ్డి నగర్ లో ప్రారంభించవద్దని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలను ఏర్పాటు చేస్తే వారి పై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోబడతాయని ఎంఈఓ హెచ్చరించారని ఇన్స్పైరింగ్ యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు పాక నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ తో ప్రజా ప్రశ్న దినపత్రిక విలేఖరి ఎంఈఓ తో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అనుమతులు లేకుండా పాఠశాలను ఏర్పాటు చేస్తే పాఠశాలను మూసి వేస్తామని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు తెలిపారు.


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
17 May 2025 · Page 8

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న
# ప్రైవేట్ విద్యాసంస్థలు



# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్టర్



ఖమ్మం (ప్రశ్న న్యూస్) లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు వలవేసి నేరుగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది.
దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ బీసీ కాంగ్రెస్ నేతల భేటీ

## - కులగణనపై రాహుల్ గాంధీకి అభినందనలు తెలిపిన నేతలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు దేశ రాజధాని ఢిల్లీలో సమావేశమయ్యారు. కులగణన అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న చొరవను అభినందిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క పురోగతిని, సంబంధిత వివరాలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. రాష్ట్రంలో కులగణనను పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఈ కీలక సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీసీ సామాజికవర్గ నేతలు హాజరై, కులగణన ఆవశ్యకతపైనా, దాని ద్వారా బీసీలకు చేకూరే ప్రయోజనాలపైనా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588